కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ శనివారం 5 సెప్టెంబర్ 2024
సంపుటి: 14, సంచిక: 184, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## కొండా సురేఖపై నాగార్జున పిటిషన్



విచారణ సోమవారానికి వాయిదా

2



## శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం

2



# దేశాభివృద్ధికి మరిన్ని సంస్కరణలు

### అనిశ్చిత పరిస్థితులున్నా ఏడు శాతం వృద్ధి నమోదు: ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ అక్టోబర్ 4 (నిఘా న్యూస్)** ప్రపంచ వ్యాప్తంగా భౌగోళిక అనిశ్చిత పరిస్థితులు కొనసాగుతున్నా భారత్ 7 శాతం వృద్ధిని నమోదు చేస్తోందని ప్రధాని మోదీ అన్నారు. భారత్‌లో పెట్టుబడులకు ఇదే సరైన సమయమని పెట్టుబడిదారులు భావిస్తున్నారని చెప్పారు. ఈ అనిశ్చితి వేళ పెట్టుబడులకు భారత్ స్వీట్ స్పాట్‌గా మారిందన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి పథాన్ని కొనసాగించే దిశగా పరివర్తన మార్పులు కొనసాగుతున్నాయని చెప్పారు. కౌటిల్య ఆర్థిక సదస్సులో శుక్రవారం ఆయన మాట్లాడారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా అవతరించాలంటే వ్యవస్థీకృత సంస్కరణలు అవసరం అని అభిప్రాయపడ్డారు. మూడోసారి అధికారం చేపట్టిన తర్వాత ఉద్యోగాలు, నైపుణ్యం, సుస్థిరాభివృద్ధి, వేగవంతమైన విస్తరణ వంటి అంశాలపై దృష్టి సారించినట్లు ప్రధాని మోదీ చెప్పారు. భౌగోళిక అత్యవసర పరిస్థితులు నెలకొన్న వేళ ప్రపంచమంతా భారత్ గురించి మాట్లాడుతుందంటేఆయా దేశాలకు మన దేశం పట్ల ఉన్న నమ్మకానికి నిదర్శనమని చెప్పారు. గడిచిన పదేళ్లలో చేపట్టిన సంస్కరణలే అందుకు కారణమన్నారు. ప్రపంచంలోనే భారత్ వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా ఉందని, ప్రస్తుతం ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతున్నామన్నారు. అత్యధికంగా ద్విచక్ర వాహనాలు, ట్రాక్టర్లు తయారయ్యే దేశం మనదేనని ప్రధాని మోదీ అన్నారు. మొబైల్ ఫోన్ల తయారీలో రెండో స్థానంలో ..మిగతా 2లో

# ధరణి స్థానంలో... కొత్త చట్టం








### నెలాఖరు లోగా కొత్త ఆర్వోఆర్ చట్టం అమలు

- 10 నెలల పాలనలో ప్రజలు కోరుకున్నవి ఇవ్వలేక పోయాం
- చట్టం రూపకల్పనలో పరిగణలోకి ప్రజల అభిప్రాయాలు
- పూర్తయిన డబుల్ ఇండ్లను దసరా లోపు అందజేస్తాం
- రాబోయే నాలుగేళ్లలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు
- రేవంత్ సర్కార్ ప్రతిష్టాత్మక నిర్ణయం
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్ అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** సంచలన నిర్ణయాలతో దూసుకుపోతున్న రేవంత్ రెడ్డి సర్కార్, మరో ప్రతిష్టాత్మక నిర్ణయం తీసుకుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌ను రద్దు చేసి కొత్త చట్టాన్ని అమల్లోకి తీసుకురావాలని ముందు నుంచి చెప్తూ వస్తున్న ప్రభుత్వం. ఆ దిశగా అడుగులు వేస్తోంది. తాజాగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన విడుదల చేశారు. ధరణి పోర్టల్‌ను రద్దు చేసి ఆర్వోఆర్ చట్టాన్ని అమల్లోకి తీసుకురానున్నట్టు పొంగులేటి ప్రకటించారు. అయితే ఈ కొత్త చట్టాన్ని ఈ నెలాఖరులోగా అమల్లోకి తీసుకురానున్నట్టు మంత్రి స్పష్టం చేశారు. తెలంగాణలో త్వరలోనే అమల్లోకి తీసుకురానున్నట్టు కొత్త ఆర్వోఆర్ చట్టం, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండే విధంగా రూపొందించినట్టు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పుకొచ్చారు. అయితే, గత ప్రభుత్వం నాలుగు గోడల మధ్యలో కూర్చొని ధరణి పోర్టల్‌ను సిద్ధం చేసినట్టుగా కాకుండా, ఈ కొత్త చట్టం రూపకల్పన విషయంలో ప్రజల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకుంటామని పొంగులేటి పేర్కొన్నారు. ధరణి పోర్టల్ వల్ల తెలంగాణ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఇప్పటికే చాలా భూసమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని మంత్రి వివరించారు. కొత్త చట్టం తీసుకొచ్చి అందరి భూ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇండ్లను గాలికి వదిలేసిందని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే పూర్తయిన డబుల్ బెడ్ రూం ఇండ్లను దసరాలోపు పేద ప్రజలకు అందజేస్తామని స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గానికి 3500 నుంచి 4 వేల ఇండ్లు మంజూరు చేయనున్నట్టు పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రతిపక్షాల సలహాలు, సూచనలు కూడా స్వీకరించేందుకు సిద్ధంగా ..మిగతా 2లో



## కల్తీ లడ్డూ విచారణలో సీబీఐ అధికారులు

స్వతంత్ర దర్యాప్తు టీం ను ఏర్పాటు చేయండి
ఐదుగురు సభ్యులతో కూడిన సిట్ అవసరం
సుప్రీం తీర్పును స్వాగతించిన సీఎం చంద్రబాబు
సంబరాలు చేసుకుంటున్న వైసీపీ

2

## మహిళలకు దసరా కానుక... ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం

మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి ప్రకటించే అవకాశం
ఈ నెల 10న చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం





2

# ఛత్తీస్‌గఢ్‌లో... 36 మంది మావోల హతం

భద్రతా బలగాలకు మావోయిస్టులకు మధ్య భీకర ఎన్‌కౌంటర్
కాల్పులతో దద్దరిల్లిన నారాయణపూర్-దంతెవాడ సరిహద్దు



**ఛత్తీస్‌గఢ్ అక్టోబర్ 4 (నిఘా న్యూస్)** ఛత్తీస్‌గఢ్ మరోసారి కాల్పులతో దద్దరిల్లింది. రాష్ట్రంలోని నారాయణపూర్-దంతెవాడ సరిహద్దుల్లోని మాడ్ ఏరియాలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. దాదాపుగా ..మిగతా 2లో



## కొండా ఆరోపణలపై రాహుల్ స్పందించాలి

కేంద్రమంత్రి అశ్వనీ వైష్ణవ్ డిమాండ్

2

## స్కిల్ యూనివర్సిటీ తరహాలో స్పోర్ట్స్ బోర్డు

### 2036 ఒలింపిక్స్ కోసం సిద్ధం కావాలి
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్ అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** ప్రభుత్వ స్పోర్ట్స్ పాలసీపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి స్టేడియంలో యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. యంగ్ ఇండియా అకాడమీ ఏర్పాటుతో పాటు హైదరాబాద్ లో ఉన్న అన్ని ప్రధాన స్టేడియాలను ఒకే హబ్‌గా తీర్చిదిద్దాలి అని సూచించారు. ఇక, స్కిల్ యూనివర్సిటీ బోర్డు తరహాలో స్పోర్ట్స్ బోర్డు ఏర్పాటు చేయాలని చెప్పారు. క్రీడల్లో పతకాలు సాధించే క్రీడాకారులకు ఇచ్చే ప్రోత్సాహకాల పైన అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలి అని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. 2036 ఒలింపిక్స్ ను దృష్టిలో ఉంచుకుని పాలసీ సిద్ధం చేయాలి అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఆ తర్వాత, పేద ప్రజల హృదయాలలో దీపమై వెలిగిన మహనీయుడు కాకా ..మిగతా 2లో

# 20 లక్షల మందికి అందని రుణ మాఫీ


రేవంత్ అసమర్థత
రైతులకు కోలుకోలేని శాపం
రుణమాఫీ కాలేదని వ్యవసాయ మంత్రే చెప్పారు
సీఎం బండారం మరోసారి బట్టబయలైంది
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు

**హైదరాబాద్ అక్టోబర్ 4 (నిఘా న్యూస్)** సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విటర్ వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. 20 లక్షల మందికి రుణమాఫీ అందలేదని వ్యవసాయ ..మిగతా 2లో



# మహిళలకు దసరా కానుక...
# ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం

## మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి ప్రకటించే అవకాశం
## ఈ నెల 10న చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం



**అమరావతి అక్టోబర్ 4 (నిఘా న్యూస్)** టీడీపీ కూటమి ప్రభుత్వం ఏపీ ప్రజలకు దసరా కానుకను ఇస్తుందా అంటే భారీగానే అని ప్రచారం సాగుతోంది. ఈ నెల 10న ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకుంటారు అని అంటున్నారు. అందులో ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో కొన్నింటిని అయినా దసరా నుంచి అమలు చేయడానికి సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తారు అని అంటున్నారు. మహిళలకు దసరా కానుకగా ఉచితంగా ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే వరాన్ని బాబు ఇవ్వబోతున్నారు అని పెద్ద ఎత్తున ప్రచారం అయితే సాగుతోంది. మహిళలకు ఉచిత బస్సు సదుపాయం విషయం మీద మంత్రి వర్గం సీరియస్ గనే చర్చిస్తుంది అని అంటున్నారు. ఇప్పటికే ఆర్టీసీ అధికారుల బృందం కర్ణాటక, తెలంగాణా రాష్ట్రాలలో పర్యటించి వచ్చి మరీ ఒక నివేదికను ప్రభుత్వానికి అందించారని అంటున్నారు. ఆ నివేదిక మీద మంత్రి వర్గం కీలకమైన నిర్ణయం తీసుకుంటుంది అని అంటున్నారు. జిల్లా పరిధిలోనే మహిళలకు ఉచిత బస్సు సదుపాయం కల్పించాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకుంది అని అంటున్నారు. అంటే సొంత జిల్లాలో మహిళలు ఎక్కడ నుంచి ఎక్కడికి అయినా వెళ్లవచ్చు. మరి దీనికి సంబంధించి విధి విధానాలను కూడా ఖరారు చేశారు అని అంటున్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి ఈ చాన్స్ అని అంటున్నారు. పేదరికమే కొలమానంగా ఈ ఉచిత బస్సు సదుపాయాన్ని కల్పించాలా లేక అందరికీ అవకాశం ఇవ్వాలా అన్న చర్చ కూడా ఉంది. అదే సమయంలో కొన్ని బస్సులను మాత్రమే ఫ్రీ సర్వీస్ కోసం రిజర్వ్ చేసి పెడితే మిగిలిన బస్సులలో ఆదాయం వస్తుంది అలాగే ప్రయాణీకులు అందరూ వాటిలో ప్రయాణించేందుకు వీలు ఉంటుందని కూడా ఆలోచిస్తున్నారుట. అదే విధంగా ఈ నెలాఖరున వచ్చే దీపావళి నుంచి ఉచితంగా మహిళలకు మూడు వంట గ్యాస్ సిలిండర్లను కూడా ఇచ్చే పథకానికి ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. ఇక మహిళలు పద్దెనిమిదేళ్ళు నిండితే చాలు నెలకు 1500 రూపాయలు ఇస్తామన్న దాని మీద కూడా మంత్రి మండలి చర్చిస్తుందని అయితే అది మాత్రం ఇపుడే కాదని విధి విధానాలు పూర్తిగా రూపొందించిన మీదటనే నిర్ణయం తీసుకుంటారు అని అంటున్నారు. అదే విధంగా రైతులకు ఏడాదికి ఇరవై వేల రూపాయలు ఇచ్చే పథకాన్ని కూడా పీఎం కిసాన్ పథకంతో జత చేయడం ద్వారా ఆరు వేల రూపాయల భారాన్ని తగ్గించుకుంటూ మిగిలిన మొత్తానికి విడతల వారీగా అందచేయడానికి చూస్తున్నారని చెబుతున్నారు. ఈ పథకాన్ని సంక్రాంతికి అమలు చేసే విషయం కూడా మంత్రి మండలి సమావేశంలో చర్చిస్తారు అని అంటున్నారు. ఇక తల్లికి వందనం పథకం అయితే వచ్చే ఏడాది నుంచి అమలు చేయాలని అనుకుంటున్నారు. ఏది ఏమైనా టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అయ్యేలోపుగా ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అన్నీ అమలు చేయాలని పట్టుదలగా ఉన్నారని అంటున్నారు. వైసీపీ నుంచి ఏ ఒక్క విమర్శ రాకుండా ఈ పథకాలను అమలు చేసి తమ సత్తా నిరూపించుకోవాలని టీడీపీ కూటమి చూస్తోంది అని అంటున్నారు. మొత్తానికి ఫ్రీ బస్సు పథకం కనుక దసరాకు అమలు అయితే మహిళలకు పెద్ద బహుమతే బాబు ఇస్తున్నట్లుగా భావించాలని అంటున్నారు.

# కల్తీ లడ్డూ విచారణలో సీబీఐ అధికారులు

### స్వతంత్ర దర్యాప్తు టీం ను ఏర్పాటు చేయండి
### ఐదుగురు సభ్యులతో కూడిన సిట్ అవసరం
### సుప్రీం తీర్పును స్వాగతించిన సీఎం చంద్రబాబు
### సంబరాలు చేసుకుంటున్న వైసీపీ



**అమరావతి అక్టోబర్ 4(నిఘా న్యూస్)** తిరుమల శ్రీవారి లడ్డు విషయంలో సుప్రీంకోర్టు మరోసారి సంచలన వ్యాఖ్యలు చేయడమే కాకుండా కీలక ఆదేశాలు జారీ చేసింది. తిరుమల శ్రీవారి లడ్డు విషయంలో శుక్రవారం సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఈ సందర్భంగా దాదాపు రెండు గంటల పాటు విచారణ జరిగింది. అనంతరం సుప్రీంకోర్టు లడ్డు విషయంలో కీలక ఆదేశాలు జారీ చేసింది. తిరుమల శ్రీవారి లడ్డు కల్తీ వ్యవహారంలో నిజానిజాలు తేల్చేందుకుగాను స్వతంత్ర దర్యాప్తు టీం ను ఏర్పాటు చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. ఐదుగురు సభ్యులతో కూడిన సిట్ ను ఏర్పాటుచేసి తిరుమల శ్రీవారి లడ్డు కల్తీ విషయంలో ఆధారాలను వెలికి తీయాలని స్పష్టం చేసింది. ఐదుగురు సభ్యులలో ఇద్దరు సిబిఐ ఆఫీసర్లు ఉండాలని పేర్కొంది. అలాగే సిట్ నుంచి అంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఇద్దరు అధికారాలు ఉండాలని తెలిపింది. ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ నుంచి కూడా ఒక నిపుణులు ఖచ్చితంగా ఉండాలని పేర్కొంది. మొత్తం ఐదుగురు సభ్యులతో ఈ సిట్ ఏర్పాటు కావాలని సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. ఇక ఈ విచారణ సిబిఐ డైరెక్టర్ పర్యవేక్షణలో మాత్రమే జరగాలని తెలిపింది. ఈ సిట్ విషయంలో ఎవరు జోక్యం చేసుకోకూడదని స్పష్టమైన వ్యాఖ్యలు చేసింది. ఈ తిరుమల శ్రీవారి వ్యవహారం పొలిటికల్ డ్రామాగా మారాలని, తాము కోరుకోవడం లేదని సుప్రీంకోర్టు వెల్లడిరచడం గమనార్హం.రాజకీయంగా తిరుమలతిరుపతి లడ్డు విషయంలో వాఖ్యలు చేయొద్దు కూడా వెల్లడిరచింది సుప్రీం కోర్టు. ఇకతిరుమల శ్రీవారి లడ్డూ వివాద పిటీషన్ పై సుప్రీం కోర్టులో టిటిడి తరపున సిద్ధార్థ లూథ్రా, ఏపి ప్రభుత్వం తరపున ముకుల్ రోత్గి వాదనలు వినిపించారు. టిటిడి మాజీ ఛైర్మన్, రాజ్యసభ సభ్యులు వై.వి. సుబ్బారెడ్డి తరపున కపిల్ సిబల్ వాదనలు వినిపించడం జరిగింది. సుబ్రహ్మణ్యస్వామి స్వయంగా తానే వాదనలు వినిపించారు. అయితే సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై వైసీపీ సంబరపడిపోతుంది. కాగా అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఈ తీర్పును ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్వాగతించారు.సిట్ (స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్) ఏర్పాటు నిర్ణయాన్ని ఆయన అభినందించారు. ఈ మేరకు, చంద్రబాబు "ఎక్స్" (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ, "తిరుపతి లడ్డూ కల్తీ వ్యవహారంపై దర్యాప్తుకు సీబీఐ, ఏపీ పోలీసులు, ఎఫ్ఎస్ఎస్ఏఐ అధికారులతో కూడిన సిట్‌ను ఏర్పాటు చేస్తూ సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలను స్వాగతిస్తున్నాను. సత్యమేవ జయతే. ఓం నమో వేంకటేశాయ అని ట్వీట్ చేశారు. ఈ తీర్పు సత్యం, న్యాయాన్ని సమర్థించడంలో కీలకమైన అడుగు అని, అన్ని సంబంధిత పక్షాల సమర్థనతో దర్యాప్తు జరగాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఛత్తీస్‌గఢ్‌లో...
# 36 మంది మావోల హతం


మొదటి పేజీ తరువాయి...



36 మంది మావోయిస్టులు హతమయ్యారు. భారీ ఎత్తున పేలుడు పదార్థాలు, ఆటోమేటిక్ గన్స్ స్వాధీనం చేసుకున్నారు. ఈ ఎన్‌కౌంటర్‌తో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. యాంటీ నక్సల్ ఆపరేషన్ నిర్వహిస్తున్న సమయంలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య భీకర ఎన్‌కౌంటర్ జరిగింది. మృతుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటి వరకు భద్రతా బలగాలకు ఎలాంటి నష్టం వాటిల్లలేదని సమాచారం. ఇటీవల కాలంలో ఇంత పెద్ద సంఖ్యలో మావోయిస్టులు మరణించిన దాఖలాలు లేవు. జిల్లా రిజర్వ్ గార్డ్, స్పెషల్ టాస్క్ ఫోర్స్ నిన్న మావోయిస్ట్ వ్యతిరేక ఆపరేషన్ ప్రారంభించాయి. మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో ఇరు వర్గాల మధ్య ఎన్‌కౌంటర్ ప్రారంభమైంది. ఇప్పటికీ కాల్పులు జరుగుతూనే ఉన్నట్లు సమాచారం. ఏక్–47 రైఫిళ్లతో సహా అటల్ట్ రైఫిళ్లు, ఇతర ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పెద్ద ఎత్తున మావోయిస్టులు ఉన్నారనే ఇంటెలిజెన్స్ నివేదిక ఆధారంగా ఓర్చా, బర్సూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని గోవెల్, నెందుర్, తుల్తుడి గ్రామాల్లో జాయింట్ ఆపరేషన్ ప్రారంభించారు. అటవీ ప్రాంతంలోకి పారిపోయిన మావోల కోసం భద్రతా బలగాలు గాలిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. మావోయిస్టులకు వ్యతిరేకంగా జరిగిన అతిపెద్ద విజయాల్లో ఇది ఒకటని అక్కడి అధికారులు అభివర్ణిస్తున్నారు. ఛత్తీస్‌గఢ్‌కి చెందిన ఇద్దరు యువ ఐపీఎస్ అధికారులు ప్రభాత్ కుమార్, గౌరవ్ రాయ్ నాయకత్వంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాలను సీఎం విష్ణుదేవ్ అభినందించార. సైనికుల ధైర్యాన్ని కొనియాడారు. ఈ ఏడాది కాంకేర్ ఎన్‌కౌంటర్‌లో 29 మంది మావోయిస్టులు మరణించారు. తాజాగా జరిగిన ఎన్‌కౌంటర్ దాని కన్నా పెద్దది. 2024లో ఇప్పటి వరకు ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మహారాష్ట్రల్లో కలిపి 200 మందికి పైగా మావోయిస్టులు హతమయ్యారు. ప్రతీ ఎన్‌కౌంటర్‌లో ఆరు నుంచి 10 మంది మావోలు హతమవుతున్నారు.

# కొండా ఆరోపణలపై
# రాహుల్ స్పందించాలి

### కేంద్రమంత్రి అశ్వనీ వైష్ణవ్ డిమాండ్



**హైదరాబాద్ అక్టోబర్ 4(నిఘా న్యూస్)** మంత్రి కొండాసురేఖ వ్యాఖ్యలు, ఆరోపణలు పార్టీతో పాటు ప్రభుత్వాన్ని ఇరకటాంలోకి నెట్టేసినట్లున్నాయి. సినీ సెలబ్రిటీలు సమంత–నాగచ్కైతన్య విడాకుల వ్యవహారంపై మంత్రి అనవసరంగా నోరుపారేసుకున్నారు. తనకు ఏమాత్రం సంబంధం లేని విషయాలపై కొండా సురేఖ పదేపదే ఆరోపణలు చేయటంతో ప్రతిపక్షపార్టీలకు కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రభుత్వంపై దాడిచేయటానికి అస్త్రాలు ఇచ్చినట్లయ్యింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను టార్గెట్ చేయాలని అనుకున్న మంత్రి చివరకు రాజకీయాలతో ఎలాంటి సంబంధంలేని అక్కినేని కుటుంబం, సమంతపై తీవ్రమైన ఆరోపణలు చేసి రోడ్డుమీదకు లాగేశారు. బీజేపీ నేత, కేంద్రమంత్రి అశ్వనీ వైష్ణవ్ ట్విట్టర్ వేదికగా రాహుల్ గాంధీకి వేసిన ప్రశ్నే నిదర్శనం. వైష్ణవ్ మంత్ర కొండా సురేఖ ఆరోపణలపై స్పందించాలని రాహుల్ ను డిమాండ్ చేశారు. మంత్రి వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీ మహిళా వ్యతిరేక మనస్తత్వానికి నిదర్శనమని కేంద్రమంత్రి మండిపడ్డారు. సినీ పరిశ్రమను కాంగ్రెస్ ఏ విధంగా చూపించే ప్రయత్నాలు చేస్తోందో అర్థమవుతోందని వైష్ణవ్ అన్నారు. సమంత విడాకులపై కొండాసురేఖ అంత ఘోరమైన ఆరోపణలు చేసినా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎందుకు మౌనం వహిస్తున్నారని నిలదీశారు. అంటే కొండా సురేఖ చేసిన ఓవర్ యాక్షన్ కు కేంద్రమంత్రి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ ను పిక్చర్లోకి లాగుతున్నారు. పలువురు సినీ ప్రముఖులపై మంత్రి కొండాసురేఖ చేసిన వ్యాఖ్యలు దిగ్భ్రాంతిని కలిగించినట్లు చెప్పారు. నిజానికి అశ్వనీకి తెలంగాణాతో ఎలాంటి సంబంధంలేదు. అయినా సరే స్పందించారంటే కొండా సురేఖ చేసిన ఓవర్ యాక్షనే కారణమని చెప్పకతప్పదు. దేశానికి ఎంతో గర్వకారణమైన వినోదపరిశ్రమను కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా చూస్తోందో కొండా ఆరోపణలు, వ్యాఖ్యలతో అందిరకీ తెలిసిందన్నారు. సమాజంలో ఇలాంటి విమర్శలకు తావులేదన్నారు. కొండా చేసిన వ్యాఖ్యల విషయంలో స్పందించకుండా ఉన్నారంటే ఆమె వ్యాఖ్యలకు మద్దతుగా ఉన్నట్లే కనిపిస్తోందని వైష్ణవ్ అభిప్రాయపడ్డారు.



# శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం

**తిరుమల అక్టోబర్ 4 (నిఘా న్యూస్)** తిరుమల బ్రహ్మోత్సవాల ప్రారంభం సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు దంపతులు శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. బ్రహ్మోత్సవాల తొలిరోజు చంద్రబాబు, సతీమణి నారా భువనేశ్వరితో కలిసి ఆంజనేయస్వామి ఆలయం నుంచి ఊరేగింపుగా పట్టు వస్త్రాలు తలపై పెట్టుకుని ఆలయంలోకి ప్రవేశించారు. ముందుగా ఆలయ మర్యాదల ప్రకారం మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి, ఆలయ ఈవో శ్యామలరావు, అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు.

# దేశాభివృద్ధికి మరిన్ని సంస్కరణలు

మొదటి పేజీ తరువాయి...

ఉన్నామన్నారు. సంస్కరించు, పనితీరు మెరుగుపరుచు, రూపాంతరం చెందు అనేది తమ ప్రభుత్వం నిత్యం పటించే మంత్రమని చెప్పారు. 140 కోట్ల మంది భారతీయుల విశ్వాసమే మన బలమని పేర్కొన్నారు. భారత అభివృద్ధి కోసం మరిన్ని నిర్మాణాత్మక సంస్కరణలు తీసుకురావడానికి తాము కట్టుబడి ఉన్నామని చెప్పారు. గడిచిన పదేళ్లలో 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని పేర్కొన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థను బలోపేతం చేయడం జీఎస్టీని తీసుకురావడం గనులు, రక్షణ రంగాల్లో ప్రైవేటు పెట్టుబడులకు ప్రోత్సాహం, ఎఫ్‌డీఐ నిబంధనలు సరళీకరించడం వంటివి తమ ప్రభుత్వ విజయాలుగా ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# ధరణి స్థానంలో కొత్త చట్టం

మొదటి పేజీ తరువాయి...

ఉన్నామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

**ప్రజలు కోరుకున్న ప్రగతి సాధించలేకపోయాం.**

అయితే.. అక్టోబర్ 7వ తేదీతో, ప్రజా ప్రభుత్వం ఏర్పాడి 10 నెలలు పూర్తవుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గుర్తుచేశారు. 10 నెలల్లో ప్రజలు కోరుకున్న వాటిని సాధించలేకపోయామని మంత్రి పొంగులేటి సంచలన ప్రకటన చేశారు. రాబోయే రోజుల్లో తెల్ల రేషన్ కార్డు సహా అన్ని పథకాలను స్మార్ట్ డిజిటల్ కార్డుతో అనుసంధానం చేస్తామని తెలిపారు. ఆ స్మార్ట్ కార్డులు కూడా ఈ దసరాలోపే ఇస్తామని తెలిపారు. అర్హతలను బట్టి స్మార్ట్ కార్డు ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. రాబోయే నాలుగేళ్లలో అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని పొంగులేటి ప్రకటించారు. జనవరి నుంచి ఆసరా పెన్షన్లు, సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. రుణమాఫీ కానీ రైతులకు 13 వేల కోట్ల రూపాయలతో త్వరలోనే డబ్బులు జమ చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పుకొచ్చారు.



# మాకు ప్రజా సంక్షేమం ముఖ్యం

### మూసీ ప్రక్షాళనపై కోమటిరెడ్డి

**హైదరాబాద్ అక్టోబర్ 4(నిఘా న్యూస్)** మూసీ ప్రక్షాళన ఎట్టి పరిస్థితుల్లో ఆగదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం అసోచాం ఆధ్వర్యంలో హెచ్ఐసీసీ నోవాటెల్ లో జరిగిన "అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సమ్మిట్ 2024" కు ముఖ్య అతిథిగా హాజరై ప్రతిపక్ష పార్టీల ద్వంద్వ విధానాలపై మండిపడ్డారు. మూసీ పేరుతో జైకా నుంచి వెయ్యి కోట్లు రుణం తీసుకున్న కేటీఆర్, అధికారం పోగానే మూసీ ప్రక్షాళన వద్దని గగ్గోలు పెడుతున్నారని ఆరోపించారు. మూసీ పరివాహక ప్రాంతంలోని ప్రజలు తీవ్ర ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతుంటే, రాజకీయాలు తగదని ప్రతిపక్షాలకు సూచించారు. స్థిరమైన మౌళిక వసతుల నిర్మాణం, రాష్ట్ర సుస్థిరాభివృద్ధి కోసం ప్రగతిశీల నిర్ణయాలు తీసుకుంటున్నామని, గత పదేండ్ల తెలంగాణ విధ్వంసాన్ని సరిదిద్దేందుకు అహర్నిశలు శ్రమిస్తూ, సమ్మిళిత, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలవైపు సాగుతున్నామని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్న అర్బన్ కల్చర్‌కు అనుగుణంగా తెలంగాణలో కూడా పట్టణీకరణ జరగవలసిన ఆవశ్యకత ఉందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. అందుకోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం భవిష్యత్ సవాళ్ళను ఎదుర్కొనేందుకు, అభివృద్ధికి బలమైన పునాదులు వేయడంతో పాటు రాష్ట్ర ముఖ చిత్రాన్ని మార్చేసేందుకు అనేక మౌళిక సదుపాయాలను నిర్మిస్తున్నదని వివరించారు. హైదరాబాద్ దశ దిశను మార్చేందుకు తమ ప్రభుత్వం కంకణం కట్టుకుందని చెప్పిన మంత్రి, అందులో భాగంగానే రోడ్లు, ఆర్ఓబీలు, ఆర్‌యూబీలు, కొత్త లింక్ రోడ్లు నిర్మించడం వంటి కీలకమైన మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నదని చెప్పారు. అంతేకాకుండా అర్బన్ ఏరియాల్లో ఘన వ్యర్థాల నిర్వహణ సవాల్‌తో కూడుకున్నదని చెప్పిన మంత్రి, అందుకోసం ఎస్‌టీపీలు నిర్మించి మెరుగైన మురుగు నీటి వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం ఓఆర్ఆర్ పరిధిలో దాదాపు 40 శాతం జనాభా నివసిస్తుందని, ఇది 2028 నాటికి 50 శాతం దాటే అవకాశం ఉందన్నారు. అందుకు అనుగుణంగా పట్టణ విస్తరణ, మౌళిక వసతులను కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తమ మంత్రుల బృందమంతా కలిసి మౌళిక సదుపాయాల కల్పనను వేగవంతం చేసేందుకు స్పీడ్ (స్మార్ట్, ప్రొయాక్టివ్,ఎఫీషీయంట్,ఎఫెక్టివ్ డెలివరీ) వంటి ప్రణాళికలతో 19 ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తిచేసేందుకు ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం ఇప్పటికే బడ్జెట్‌లో రూ.10,000 కోట్లు కేటాయించడమే కాకుండా, ప్రపంచంలో అత్యంత నివాస యోగ్యమైన నగరంగా మార్చడానికి అనేక ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని వివరించారు కోమటిరెడ్డి.



# స్కిల్ యూనివర్సిటీ తరహాలో స్పోర్ట్స్ బోర్డు

మొదటి పేజీ తరువాయి...

(జి. వెంకటస్వామి) అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జి.వెంకటస్వామి జయంతి సందర్భంగా ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఎమ్మెల్యేగా, ఎంపీగా కేంద్రమంత్రిగా, సేవలందించారని.. సింగరేణి కార్మికుల జీవితాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిర్విరామంగా కృషి చేసారని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. అలాగే, తెలంగాణ తొలిదశ, మలిదశ ఉద్యమాల్లో కాకా అలు పెరుగని పోరాటం చేసారని.. 1969లో తెలంగాణ కోసం జైలు కెళ్లాడని అన్నారు. ఆయన జీవితం కార్మికులు, పేదలతోనే మమేకమైందని నిలువ నీడ లేని నిరుపేదలకు గూడు కల్పించాలని గుడిసెల పోరాటం చేసి, కొన్ని వేల గుడిసెలు పేద లకోసం వేయించారని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు.

# కొండా సురేఖపై నాగార్జున పిటిషన్

### సోమవారానికి విచారణ వాయిదా

**హైదరాబాద్ అక్టోబర్ 4(నిఘా న్యూస్)** తెలంగాణ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై సినీ నటుడు అక్కినేని నాగార్జున న్యాయస్థానాన్ని ఆశ్రయించారు గురువారం నాంపల్లి కోర్టులో పరువు నష్టం దావా వేసిన సంగతి తెలిసిందే. నాగార్జున పిటిషన్ పై శుక్రవారం న్యాయస్థానం విచారణ చేపట్టాల్సి ఉండగా వాయిదా పడిరది. న్యాయమూర్తి సెలవులో ఉండడంతో విచారణ సోమవారానికి వాయిదా వేశారు. నాగార్జున పిటిషన్ పై సోమవారం విచారణ చేపట్టనున్నారు. కాగా అక్కినేని నాగ చైతన్య, సమంత విడాకులపై మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు దేశ వ్యాప్తంగా దుమారం రేపుతున్నాయి. నాగచైతన్య, సమంత విడాకులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆరే కారణమంటూ ఆమె మీడియా ముందు సంచలన ఆరోపణలు చేశారు. అయితే నాగార్జున, నాగచ్కైతన్య కలిసి సమంతపై ఒత్తిడి తీసుకొచ్చారని, అది నచ్చకే ఆమె తన భర్తతో విడాకులు తీసుకుందంటూ కొండా సురేఖ ఆరోపణలు చేయటం సర్వత్రా సంచలనంగా మారింది. ఈ విషయంపై అటు ఇండస్ట్రీ ప్రముఖులంతా విరుచుకుపడుతుండగా, అటు బీఆర్ఎస్ నేతలు కూడా తీవ్రంగా ఖండిస్తున్నారు. ఈ పరిణామాలతో కొండా సురేఖ కాస్త వెనక్కి తగ్గి తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నా అంటూ ట్వీట్ చేశారు.

# 20 లక్షల మందికి అందని రుణ మాఫీ

మొదటి పేజీ తరువాయి...

శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించడంతో సీఎం బండారం మరోసారి బట్టబయల్కెందని కేటీఆర్ అన్నారు. 100 శాతం రుణమాఫీ పూర్తి చేశామన్న ముఖ్యమంత్రి డొల్లమాటలే అని మరోసారి తేలిపోయిందన్నారు. 2 లక్షల రుణమాఫీ పూర్తి చేశామన్న సన్నాసి మాటలు మోసం తప్ప మరొకటి కాదా అని ప్రశ్నించారు. రాబందు ప్రభుత్వం ఉంటే రైతులకు ఎలాంటి ప్రయోజనం లేదని, రేవంత్ అసమర్థత ధాన్యం దాతలకు కోలుకోలేని శాపమని కేటీఆర్ ట్వీట్ చేశారు. ఒకవైపు డిసెంబర్ 9న ఏకకాలంలో చేస్తామని మాయమాటలు చెప్పి, మరోవైపు 10 నెలల తర్వాత కూడా 20 లక్షల మందిని మోసం చేశారని మండిపడ్డారు. 2 లక్షల రుణమాఫీ పూర్తయిపోయిందన్న సన్నాసి మాటలు నయవంచన కాక మరేంటని ప్రశ్నించారు. అధికారిక లెక్కల ప్రకారమే 20 లక్షల అన్నదాతలకు అన్యాయం జరిగితే అనధికారికంగా రుణమాఫీ కాని రైతులందరో అని ట్విటర్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. చేస్తామన్న రుణమాఫీ ఇప్పటికీ పూర్తి చేయలేదు. ఇవ్వాల్సిన రైతుబంధు సీజన్ ముగిసినా ఇయ్యలేదన్నారు. రాబందుల ప్రభుత్వం ఉండి రైతులకు ఏం లాభం రేవంత్ చేతకానితనం అన్నదాతలకు కోలుకోని శాపం అని ట్విటర్ వేదికగా సీఎంపై మండిపడ్డారు.

## మహేందర్ రెడ్డిని కలిసిన ఉప్పల్ కాంగ్రెస్ నేతలు



**హబ్సిగూడ, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్‌గా నియమితులైన పట్నం మహేందర్ రెడ్డిని శుక్రవారం జనుంపల్లి వెంకటేశ్వర రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి, గడ్డం రవికుమార్, తవిడబోయిన గిరిబాబు పాల్గొన్నారు.

## విద్యుత్ కార్యాలయంలో స్వచ్ఛభారత్





**మల్లాపూర్, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** మల్లాపూర్ విద్యుత్ శాఖ కార్యాలయం ఆవరణలో గత కొన్ని నెలలుగా పిచ్చి మొక్కలు, చెట్లు పెద్ద ఎత్తున పెరగడంతో పాములు, దోమలు అధికమవడంతో చుట్టుపక్కల ఉండే నాగలక్ష్మి నగర్, బ్రహ్మపురి కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు లోనై మల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కేశవరం ఆంజనేయులు దృష్టికి తీసుకువచ్చారు.ఆయన విద్యుత్ శాఖ ఏడిఈ,ఏఈ, దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. అధికారులు నెలలు గడుస్తున్న స్పందించక పోవడంతో మల్లాపూర్ మాజీ కౌన్సిలర్, బిజెపి నాయకులు కేశవరం ఆంజనేయులు శుక్రవారం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా తన సొంత నిధులు వెచ్చించి జెసిబితో విద్యుత్ కార్యాలయంలోని పిచ్చి మొక్కలను, చెట్లను చెత్తా చెదారాన్ని తొలగించి వేయించి శుభ్రం చేయించారు. విద్యుత్ కార్యాలయంలో చెత్తా చెదారాన్ని మొక్కలను తొలగించిన కేశవరం ఆంజనేయులుకు నాగలక్ష్మి నగర్ బ్రహ్మపురి కాలనీవాసులు, విద్యుత్ శాఖ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రి పొన్నంకు గజమాలతో సన్మానం



**తూప్రాన్, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని అల్లాపూర్ టోల్ ప్లాజా వద్ద తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఆవుల రాజిరెడ్డిలు తూప్రాన్ మీదుగా నిజాంబాద్ వెళ్లే క్రమంలో టోల్ ప్లాజా వద్ద తూప్రాన్ కాంగ్రెస్ నాయకులు ఆయనకు గజమాలతో సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సారెడ్డి, తూప్రాన్ మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మామిళ్ళ కృష్ణ, జింక మల్లేష్, వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్, కౌన్సిలర్లు, పల్లెర్ల రవీంద్ర గుప్తా, నారాయణ గుప్తా, రవీందర్ రెడ్డి, పెంటా గౌడ్, మెట్టెల ఆంజనేయులు యాదవ్, వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## డ్రై డే కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పి సీఈవో



**తూప్రాన్, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** ప్రతి శుక్రవారం డ్రై డే ఫ్రైడే నిర్వహణ కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లా తూప్రాన్ మండల ప్రత్యేక అధికారి జెడ్పి సీఈవో సిహెచ్.ఎల్లయ్య శుక్రవారం మండలంలోని వట్టూరు గ్రామంలో డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. మురికి నీటి గుంటలు, అధిక శాతం నీరు నిల్వలు కాకుండా చూసుకోవాలని, సీజనల్ వ్యాధుల నుండి కాపాడు కోవాలని ఈ సందర్భంగా గ్రామస్తులకు తెలపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శేషాద్రి, ఏపీవో సంతోష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సురేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శిల్పారామంలో సందర్శకులతో బతకమ్మ ఆటలు



**ఉప్పల్, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** ఉప్పల్ మినీ శిల్పారామంలో బతుకమ్మ, దసరా ఉత్సవాల సందర్భంగా శుక్రవారం సాహితి అజ్జరపు శిష్య బృందం భరతనాట్య ప్రదర్శనలో పుష్పాంజలి, గణపతి కౌతం, మూషిక వాహన, రంజని, చక్కని తల్లికి, హరివరసం, లల్లి శ్రీ కృష్ణయ్య, అయిగిరినందిని, ముద్దుగారే యశోద, శుక్లమ్ భరధరం, తిల్లాన అంశాలను ప్రదర్శించారు. రెహ్మా, ప్రణవి, తన్వి, ధామిత, విభా, సుస్వర, హంవీక, శాన్వి, తేజశ్రీ, మోక్ష, మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. శిల్పారామం మహిళా సిబ్బంది బతుకమ్మను పేర్చి సందర్శకులతో బతుకమ్మ ఆటను ఆడారు.

# వైద్య విద్యార్థి ఫీజులు చెల్లించిన ఎమ్మెల్యే




**నాచారం, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** నాచారం రాఘవేంద్ర నగర్ కు చెందిన మహమ్మద్ కాజా నిరుపేద కుటుంబానికి చెందినవాడు కనీసం సొంత ఇల్లు కూడా లేని నిరుపేద. ఇతని కొడుకు మహమ్మద్ ఓమర్ ఫరూక్ ను ప్రైవేటు స్కూల్లో చదివించే ఆర్థిక స్తోమత లేక ఏడవ తరగతి నుండి 12వ తరగతి వరకు గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్ ఏర్పాటు చేసిన తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషనల్ సొసైటీ లో చదివించాడు ఇంటర్లో 956 మార్కులు సాధించి గోల్డ్ మెడల్ అందుకోవడం జరిగింది. అనంతరం టిఎంఆర్ జె సి బార్యాస్ లో నీట్ కోచింగ్ తీసుకొని ప్రతిష్టాత్మకమైన ఎన్.ఈ.ఈ.టి ఎంట్రన్స్ లో స్టేట్ ర్యాంక్ 1583 సాధించాడు.వారి ఆర్థిక పరిస్థితులు డాక్టర్.అయ్యేందుకు మళ్ళీ అడ్డుపడ్డాయి. అలాంటి సమయంలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి నియోజకవర్గంలోని నిరుపేద వైద్య విద్యార్థులకు అండగా ఉంటూ వారికి ఐదు సంవత్సరాల కాలేజీ ఫీజులు కడుతున్న విషయం తెలిసి గ్రేటర్ బారాస నాయకులు సాయి జన్ శేకర్ తో ఎమ్మెల్యేని కలవడం జరిగింది. విద్యార్థితో మాట్లాడిన ఎమ్మెల్యే, ఫరుక్ కు ఐదు సంవత్సరాల కాలేజీ ఫీజులు కడతానని హామీ ఇవ్వడం జరిగింది. ఎంబిబిఎస్ అయ్యాక ఎండి కోస్ కూడా సహకరిస్తానని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రేటర్ బారాస నాయకులు సాయి జన్ శేకర్ బారాస మహిళ నాయకురాలు అజ్మీర తదితరులు పాల్గొన్నారు.

# భగాయత్ లో ఉన్న కాలనీలను అభివృద్ధికి కృషి

### కార్పొరేటర్ బండారు శ్రీవాణి

### భగాయత్ కాలనీలలో పర్యటించిన జోనల్ కమిషనర్



**రామంతాపూర్, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** పలు దఫాలుగా రామంతపూర్ భగాయత్ లో ఉన్న కాలనీలను జిహెచ్ఎంసి పరిధిలో విలీనం చేయాలని జిల్లా కలెక్టర్, జిహెచ్ఎంసి కమీషనర్ లను కార్పొరేటర్ కలిసి విజ్ఞప్తి చేసి వినతి పత్రాలు అందజేశారు. అందులో భాగంగా కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు అధికారిక బృందం రామంతపూర్ భగాయత్ కాలనీలలోని బాలకృష్ణ నగర్, వెంకట సాయి నగర్, అన్నపూర్ణ కాలనీ, సాబీరా కాలనీ, సత్య నగర్, లక్ష్మి శ్రీకాంత్ కాలనీ లలో పర్యటించారు. రామంతపూర్ బగాయాత్ లో ఉన్న కాలనీలను జిహెచ్ఎంసి పరిధిలోనే గుర్తించి ఆయా కాలనీలకు సంబంధించిన అభివృద్ధి పనులకు ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ సహకరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి మాట్లాడుతూ ఈ మహత్తరమైన కార్యక్రమానికి సహకరించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. భగాయత్ కాలనీలో అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మ దీపికలు.. రామాయణ భారత, భగవద్గీతలు

### ధార్మికోపన్యాసకులు డా.సురేశ్ బాబు



**కర్నూలు/తుగ్గలి, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** లోకాస్సమస్తాస్సుఖినోభవంతు అంటూ విశ్వ కళ్యాణాన్ని కాంక్షించే హిందూ సనాతన ధర్మానికి తరాలు మారినా యుగాలు గడచినా చెదరని దీపికలుగా నిలిచేవి భారత, రామాయణ, భాగవత, భగవద్గీత లేనని వాటి అధ్యయనం, ప్రవచనము నిరంతరం జరగాలని, వాటి ద్వారా వ్యక్తి, కుటుంబ, సామాజిక, దేశ ధర్మాలను తెలుసుకునే వీలు కలుగుతుందని, గోవు సకల దేవతాస్వరూపమని , గోసేవ దేవతాసేవ మాత్రమేకాక దేశసేవ అవుతుందని ధార్మిక ప్రవచకులు డాక్టర్ తొగట సురేశ్ బాబు అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా, తుగ్గలి మండలం, మారెల్ల గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి ఆలయం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ, కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ధార్మిక సభా కార్యక్రమంలో మూడు రోజుల పాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ధార్మిక ప్రవచకులు, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ తొగట సురేశ్ బాబు చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, గ్రామ సర్పంచ్ సుగుణావతమ్మ, సలహాదారులు యర్రం సుధాకర రెడ్డి, ధర్మ ప్రచార మండలి సభ్యులు ఎ.కోదండరాం, తలారి అంజి, మాజి ఎంపిటిసి ఈడిగ వెంకట రాముడు, భజన మండలి అధ్యక్షులు చాకలి పెద్దయ్య, నక్క శివశంకర్, మంకె.లింగన్న, వై.కౌలుట్ల, పి.రామాంజనేయులు, తలారి లక్ష్మీ నారాయణ, సుధాకర్, ఉపాధ్యాయులు రవీంద్రనాథ్ ఇ.ధృవమూర్తి, ఎం.పెద్దయ్య, భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమాతకు ఎమ్మెల్యే పూజలు

### పాల్గొన్న కార్పొరేటర్ జెరిపోతుల, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి



**మౌలాలి, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ హెచ్ బీ కాలనీ వెంకటేశ్వర నగర్ షిరిడి సాయిబాబా ఆలయ సముదాయంలో ఉన్న దుర్గమాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, ఫేస్-1 గ్రౌండ్ లో కమ్యూనిటీ హాల్ కోసం నూతనంగా నిర్మించిన వాచ్ మెన్ రూమ్ ను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ డివిజన్ పరిధిలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామని అవన్నీ మన కళ్ళ ముందే కనపడుతున్నాయని ఇక ముందు కూడా అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు బేటి పాండు ప్రతాపరెడ్డి ప్రసాద్, సికిందర్ రెడ్డి దేవేందర్, షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్టు కార్యవర్గం, సంక్షేమ సంఘం కార్యవర్గం, బీఆర్ఎస్ నాయకులు జంపాల్ రెడ్డి, నవీన్ గౌడ్, చారి, బాలయ్య గౌడ్, పూస రమేష్, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ మూలస్థానమ్మ నవరాత్రి పూజలు



**చంద్రగిరి, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** పాకాల మండలంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నేంద్రగుంట శ్రీమూలస్థానమ్మ ఆలయంలో మొదటిరోజు శ్రీ బాలత్రిపురసుందరి దేవి పూజ, రెండవ రోజు గాయత్రి దేవి పూజ నైవేద్య కార్యక్రమాలు శుక్రవారం ఆలయ నిర్వహాలు శ్రీమూలస్థానమ్మ దేవి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. గాయత్రిదేవి పూజ వి.దయానంద చౌదరి దంపతులు ఆధ్వర్యంలో జరిగింది.అన్న ప్రసాద వితరణ వి.మనోహర్ నాయుడు దంపతులు చేశారు.అదేవిధంగా పాకాల శ్రీరాముని ఆలయం,కన్యకా పరమేశ్వరి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీమూలస్థానమ్మ దేవి ఆలయ కమిటీ అధ్యక్షుడు బాలనాగేంద్ర నాయుడు,ఆలయ పూజారి రమేష్ నాయుడులు మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలలోభాగంగాఅక్టోబర్ మూడవ తేదీ గురువారం నుండి 12వ తేదీ శనివారం వరకు నేంద్రగుంట శ్రీమూల స్థానమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించ బడతాయని పేర్కొన్నారు. అలాగే అమ్మవారికి అభిషేకంచేసి, నైవేద్యంసమర్పించిభక్తులుమొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బోయపాటి నాగరాజు నాయుడు,మనోహర్ నాయుడు, ధనంజయ నాయుడు, ఉమాపతి నాయుడు భక్తులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.




గోల్నాక డివిజన్ పరిధిలో తిరుమల్ నగర్ ఏకే ప్లాజా వద్ద రూ.7 లక్షలతో కొత్తగా ఏర్పాటు చేస్తున్న డ్రైనేజీ పైప్ లైన్ పనులకు అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి ఏఈ రోహిత్, స్థానిక ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

*-గోల్నాక, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):*


## గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు

### మెడికల్ ఆఫీసర్ డాక్టర్.మధుబాబు



**రాజోలి, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** రాజోలి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. బరువు ఎత్తు బిపి షుగర్ రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ గర్భిణీ స్త్రీలు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా తీసుకోవాలని, ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు వాడాలని, ఆకు కూరలు పండ్లు ఎక్కువగా తీసుకోవాలని ఆయన అన్నారు. అలాగే ఆంగన్ వాడి కేంద్రములో ఇచ్చే పౌష్టిక ఆహారం, గుడ్లు పాలు వాడాలని ఆయన మాట్లాడుతూ తెలిపారు. బరువు పనులు చేయరాదని అన్నారు. కాన్పు ఇంటి దగ్గర కాకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు కావాలన్నారు. అప్పుడే తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టిబి నోడల్ అధికారి జయప్రకాశ్, హెల్త్ సూపర్ వైజర్ హెలెన్ రంజిత్ కుమార్, ఏ ఎన్ ఎం లు ఆశా కార్యకర్తలు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## డిఎంజెయు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఆంజనేయులు



**నాచారం, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మంతూరి ఆంజనేయులుకు బాధ్యతలు అప్పగిస్తూ తీర్మానించినట్లు డిఎంజెయు రాష్ట్ర కమిటీ ఓ పత్రిక ప్రకటనలో స్పష్టం చేసింది. యూనియన్ బలోపేతానికి కృషి చేస్తూ డిజిటల్ మీడియా జర్నలిస్టుల హక్కుల సాధన కోసం అహర్నిశలు సేవలు అందించగలడనే విశ్వాసాన్ని వ్యవస్థాపకులు ఎంపెల్లి ముతేష్, రాష్ట్ర అధ్యక్షులు కే.రాజేంద్ర ప్రసాద్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి బొడ్డు అశోక్ ప్రకటించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా డిఎంజెయు జాతీయ నాయకులు చందా శ్రీనివాస్ హాజరై దిశానిర్దేశం చేశారు.

## విశాఖ ఉక్కును కేంద్రం కాపాడాలి

### సిపిఐ (ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి పలివేల వీరబాబు



**విశాఖపట్నం, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** అక్టోబర్ 4 (నిఘా న్యూస్) విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించు కోవాలని సిపిఐ (ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి పదివేల వీరబాబు అన్నారు. ఇప్పటికే స్టీల్ ప్లాంట్ కార్మికులు రెండున్నర సంవత్సరాలుగా తమ నిరసన దీక్షలు తెలియజేస్తూనే ఉన్నారని తెలిపారు. నేటికీ కార్మికులకు సమస్యలపై బిజెపి ప్రభుత్వ స్పందించక పోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉక్కు కర్మగారని కావాలనే కొందరు నష్టాలు చూపించడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. కర్మాగారాన్ని వేధిస్తున్న ముడిసరుకు సమస్య తక్షణమే పరిస్థితి ఉందని మూడు సరుకు లేనందునే ఉత్పత్తి తగ్గి నష్టాల బారిన పడే అవకాశం ఉన్నాయని వీరబాబు అన్నారు. ప్రైవేటీకరణ వల్ల ఏళ్ల తరబడి పనిచేస్తున్న ప్లాంట్ ఉద్యోగులు, నిర్వాసితులు కాంట్రాక్టులు, కార్మికులు, తీవ్రంగా నష్టపోతారని ఆయన తెలిపారు. రాష్ట్రానికి దేశానికి ఎంతో ఉత్పత్తి అందిస్తున్న వేలాదిమంది కార్మికుల జోనోపాధికి ఆటంకం కలగకుండా నేటి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ప్రైవేటీకరణ నిర్ణయాన్ని విరమించాలని సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివేల వీరబాబు అన్నారు.

## శోభాయాత్రల్లో డీజేలకు అనుమతి లేదు




**లోకేశ్వరం, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** మండల పరిధిలో బతుకమ్మ, దుర్గా శోభయాత్రలకు ఎలాంటి డీజేలకు అనుమతి లేదని, ఎవరైనా నిబంధనలు అతిక్రమించి నట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ అశోక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎవరైనా డీజేలు ఉపయోగిస్తే యాత్రకు సంబంధించిన వ్యక్తులపై, డీజేల యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రజలందరూ పోలీస్ వారికి సహకరించి శాంతియుత, ప్రశాంతమైన వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని కోరారు.

## డ్రైనేజీ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**మల్లాపూర్, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని బాబా నగర్ లో 17 లక్షల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కి ఎమ్మెల్యే శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, వాటర్ వర్క్ ఏఈ. వేణు గోపాల్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు దయాకర్ రెడ్డి, ప్రవీణ్, వాసు, మూర్తి, గౌసు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్




**పెబ్బేరు, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే దోమల నివారణకు పరిష్కార మార్గమని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో పర్యటించారు. ముందుగా ముదిరాజ్ కాలనీలో, ఎస్సీ వాడలో ఉన్న అంగన్వాడి సెంటర్లను పరిశీలించారు. అంగన్ వాడి కేంద్రాలలో ఉన్న పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ గా మానిటర్ చేయాలని, ఎత్తు తక్కువ, బరువు తక్కువ ఉన్న పిల్లలను గుర్తించి వారికి అవసరమైన అదనపు పౌష్టికాహారం అందజేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. తదనంతరం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించారు. దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రతలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి ఎంపీడీఓ రవీందర్, ఎంపీఓ రోజా రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ కుమార్, అంగన్ వాడి కార్యకర్తలు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స కోసం స్పందన ఫౌండేషన్ సాయం



**శ్రీకాకుళం, అక్టోబరు 4 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం బడేకుప్పన్నపేట కార్య స్థానంగా పనిచేస్తున్న కేపీ స్పందన ఫౌండేషన్ వారు కోటబొమ్మాళి మండలం సరియాబొడ్డపాడు గ్రామానికి చెందిన రోణంకి యుగంధర్ కు సాయం అందించింది. పేదింటి యుగంధర్ 22 సంవత్సరాల వయస్సులోనే తీవ్ర ఫైలేరియా కారణంగా అనవసర కండర కణజాలం విపరీతంగా పెరిగి కుడి కాలు మొత్తం తీవ్రంగా వాచిపోయింది. ఆరు ప్లాస్టిక్ సర్జరీలు అసరమని వైద్యులు చెప్పగా గత 70 రోజులుగా హాస్పిటల్ లోనే వుండి తల్లిదండ్రులు వైద్యం చెప్పిస్తున్నారు. ఇప్పుడు రెండు సర్జరీలు అయ్యాయని మిగతావి పూర్తి అయ్యేంత వరకు పొట్ట గడవడానికి, మందులు ఖర్చులు కోసం స్పందన ఫౌండేషన్ ను ఆశ్రయించగా ఆ సంస్థ ప్రధాన క్రియాశీల సభ్యులు షణ్ముఖ మాస్టర్ విశాఖ కేజీహెచ్ హాస్పిటల్ కు వెళ్లి 10 వేల రూపాయలు అందజేశారు.

## పల్లివూరులో రేషన్ షాప్ ప్రారంభం



**శ్రీకాకుళం, అక్టోబరు 4 (నిఘా న్యూస్):** పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఆదేశాల మేరకు వజ్రపుకొత్తూరు మండలం పల్లివూరు పంచాయతీలో శుక్రవారం నూతన రేషన్ షాపును ప్రారంభోత్సవం చేసిన వజ్రపుకొత్తూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సూరాడ మోహన రావు, గోవిందపురం మాజీ పి హెచ్ సి చైర్మన్ పుచ్చ ఈశ్వరరావు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఎంఎల్ఏ దృష్టికి తీసుకువెళ్లామని, వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం చేయడం జరిగిందని అన్నారు. ఎంఎల్ఏ చొరవతో గ్రామ ప్రజలకు కొంత ఇబ్బంది తొలిగాయని అన్నారు. త్వరలోనే రేషన్ కార్డులు లేని కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఉపాధ్యక్షులు ఉమామహేశ్వరరావు, స్థానిక నాయకులు వంక రామారావు, మురిపింటి పాపారావు, కొనారి కిరణ్ ,శాంతమూర్తి, లోకనాథం, తిమ్మల కృష్ణ, నెయ్యిల, సూరి నారాయణ, లండ వాసు, తులసిరావు, తిమ్మల కృష్ణ, నూతన డీలర్ సతీష్, సైనీ కామరాజు, జనసేన నాయకులు పెంటారావు, తదితరులు పాల్గొన్నారు.

# యువతకు వృత్తి నైపుణ్య శిక్షణను అందించాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశం



**నిర్మల్, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిరుద్యోగ యువతకు శిక్షణపై జిల్లాస్థాయి వృత్తి నైపుణ్య సొసైటీ ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాల్లో నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి కల్పించేలా వృత్తి నైపుణ్య శిక్షణలు అందించాలని ఆదేశించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాలు లబ్ధి పొందేలా వసతితో కూడిన శిక్షణలు అందిస్తున్నదని తెలిపారు. ఆసక్తి కలిగిన యువతను గుర్తించి వివిధ కోర్సులకు శిక్షణలు పొందేలా యువతను ప్రోత్సహించాలనిసూచించారు. జిల్లాలోని ఐటీఐ, పాలిటెక్నిక్, ఇతర వృత్తి నైపుణ్య కేంద్రాల ద్వారా ఎలక్ట్రీషియన్, డీజిల్ మెకానిక్, సోలార్, ఏసీ టెక్నీషియన్, మార్కెటింగ్, బ్యూటీషియన్ తదితర రంగాల్లో శిక్షణను అందించాలన్నారు. వివిధ అంశాల్లో శిక్షణ అందించి జాబ్ మేళాలు నిర్వహించి స్వయం ఉపాధి పొందేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ వృత్తి నైపుణ్య కేంద్రాల ద్వారా శిక్షణను తీసుకున్నవారికి ప్రభుత్వ, ప్రయివేట్ రంగాలలో మంచి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, సీపీవో జీవరత్నం, డీఆర్డీవో విజయలక్ష్మి, ఇంటర్మీడియేట్ విద్యాధికారి పరుశురాం, డీటీడీఓ ఆంబాజీ, ఉపాధి కల్పనా అధికారి శంకర్, మెప్మా పీడీ సుభాష్, వృత్తి నైపుణ్య సొసైటీ ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిన్నటి వరకు కూలీలు... రేపటి నుండి ఉపాధ్యాయులు

### డీఎస్సీలో మెరిసిన మట్టి మాణిక్యాలు



**లోకేశ్వరం, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** నిరుపేద కుటుంబంలో పుట్టిన అన్నాదమ్ముళ్లు ఒకే సారి డీఎస్సీలో ర్యాంకులు సాధించారు. లోకే శ్వరం మండలంలోని పుస్పూర్ గ్రామానికి చెందిన బుల్లోల్ల దావు-భూమవ్వలకు ఇద్దరు కుమారులు విజయ్ కుమార్, అక్షయ్ కుమార్. వీరిది నిరు పేద కుటుంబం కావడంతో ప్రైవేటు పాఠశాలల్లో చదివించే స్తోమత లేక స్థానికంగా ఉన్న సర్కారు బడిలో చదివించారు. ఇరువురు పదో తరగతి వరకు పుస్పూర్లో, ఇంటర్ లోకేశ్వరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదవగా విజయ్ కుమార్ నిజామాబాద్ లో డీఈడీ పూర్తి చేశారు. అక్షయ్ కుమార్ అంబే డ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ పూర్తి చేసి బీఈడీ చదివాడు. ఇటీవల నిర్వ హించిన డీఎస్సీలో విజయ్ కుమార్ ఎసీటీ విభాగంగా 133వ ర్యాంకు సాధిం చగా అక్షయ్ కుమార్ ఎస్జీటీలో 3వ ర్యాంకు, స్కూల్ అసిస్టెంట్ తెలుగు 2వ ర్యాంకు, స్కూల్ అసిస్టెంట్ సోషల్లో 9వ ర్యాంకు సాధించారు. మొన్నటి వరకు కూలీలుగా పని చేసి చదివించిన కుమారులిద్దరూ ఒకే సారి సర్కారు కొలువుకు ఎంపిక కావడం పట్ల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

# ఎస్ ఆర్ కాలేజీలో బతుకమ్మ సంబరాలు



**కొత్తగూడెం, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** రామవరంలోని బాలికల ఎస్ఆర్ జూనియర్ కాలేజీ నందు ఘనంగా బతుకమ్మ సంబరాలు కళాశాల ఆవరణలో విద్యార్థుల ఆటలు పాటల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జోనలించార్జ్ సతీష్ ప్రిన్సిపల్ అశోక్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగ. తెలంగాణ ఆడపడుచులు అంతా సంబరంగా జరుపుకునే వేడుక. బంధాలను, అనుబంధాలను గుర్తు చేస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే పండుగ బతుకమ్మ పండుగ అని ఇదో పూల పండుగ, ప్రకృతిని పూజించే పండుగ. తొమ్మిది రోజుల పాటు ఆడి పాడి గౌరీ దేవిని అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించే తెలంగాణకే ప్రత్యేకమైన పూల సంబరం బతుకమ్మ పండుగని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్చార్జి సతీష్, కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ టీచింగ్ స్టాఫ్ శ్రీనివాస్, యాకూబ్ పాషా,పరంజ్యోతి రాజు, శ్యామ్, మాధవరెడ్డి,రవి,నాన్ టీచింగ్ స్టాఫ్ రమేష్, షకీల్, బాలు, ఖదీర్, పావని, విజయ లక్ష్మి, అనుషా ప్రమీల మౌనిక, కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

# యువత క్రియాశీల రాజకీయాలలోకి రావాలి

### బీజేపీ నేత సిరిపురం తేజేశ్వరరావు



**శ్రీకాకుళం, అక్టోబరు 4 (నిఘా న్యూస్):** యువత క్రియాశీల రాజకీయాలలోకి రావాలని బీజేపీ నేత సిరిపురం తేజేశ్వరరావు పిలుపు నిచ్చారు. రాజకీయాలలో కొనసాగాలని ఆలోచన కలిగి ఉన్న యువతి యువకులు భారతీయ జనతా పార్టీ సాధారణ సభ్యత్వం తీసుకొని పార్టీలో చేరాలని కోరారు. నిస్వార్థంగా ప్రజాసేవ చేయాలనే ఆలోచన ఉన్న ప్రతి ఒక్కరూ భారతీయ జనతా పార్టీలో చేరి పార్టీ బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిరిపురం పిలుపునిచ్చారు. ఈ తరం యువత అన్ని రంగాలలో ముందుంది. కానీ క్రియాశీల రాజకీయాలలో మాత్రం వెనుకడుగు వేస్తుందని ఆవేదన వ్యక్తపరిచారు. యువత అనుకుంటే సాధించలేనిది అంటూ ఏదీ లేదని యువత దేశానికి వెన్నెముక లాంటి వారిని దేశం అభివృద్ధి చెందాలంటే కొత్త తరం యువత రాజకీయాలలోకి రావాలని సిరిపురం తేజేశ్వరరావు ఆశాభావం వ్యక్తపరిచారు. క్రియాశీల రాజకీయాలలో పాల్గొనాలని ఆలోచన కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ సాధారణ సభ్యత్వం తీసుకొని ప్రతి ఒక్కరు కూడా 100 మందితో సాధారణ సభ్యత్వాలు భారతీయ జనతా పార్టీలో చేర్పించి రాజకీయాలలో కొనసాగాలని సిరిపురం తేజేశ్వరరావు పిలుపునిచ్చారు. పాతపట్నం నియోజకవర్గంలో యువత విశేషంగా రాజకీయాలలోకి రావాలని, రాజకీయ రంగంలో యువత రాణించడానికి ఏ అవసరం వచ్చినా రాజకీయ రంగంలో తాను యువతకు వెన్నంటే ఉంటానని యువత విశేషంగా రాజకీయాలలో పాల్గొని గ్రామాలు అభివృద్ధికి, నియోజకవర్గ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని సిరిపురం తేజేశ్వరరావు ఒక ప్రకటన విడుదల చేశారు.

### చందన చెరువు కట్టపై..

# రాను నాయక్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ



### బంజారాల వారసత్వాన్ని కాపాడుకోవాలి: శంకర్ నాయక్

బాలాపూర్, అక్టోబర్ 4 (నిఘా న్యూస్): బంజారా జాతి చరిత్ర, వారసత్వాన్ని కాపాడుకొనే భాధ్యత ప్రతి బంజారా పౌరునిపై ఉందని డా శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం మీర్పేట కార్పొరేషన్ పరిధిలోని చందన చెరువు కట్టపై తెలంగాణ విముక్తి పోరాట యోధుడు రాను నాయక్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు రాను నాయక్ ఉద్యమ నేపథ్యాన్ని గుర్తు చేసుకున్నారు. రజాకార్ల సమయంలో తెలంగాణ ఉద్యమకారులు ఊరు బయట ఉండే బంజారా నివాసాలలో తలదాచుకొనేవారని, ఆ సమయంలో రజాకార్లు లంబాడా తండాలపై దాడిచేసేవారని, తమ ప్రాణాలను పణంగా పెట్టి ఉద్యమకారులను కాపడుకొనేవారని అన్నారు. బంజారా మహిళలను రజాకార్లు హింసిస్తుంటే రాను నాయక్ రజాకర్లపై తిరగబడి పోరాడిన యోధుడుని, ఆ ఉధృత పోరాటంలో రజాకార్లు రాను నాయక్ ను కాల్చి చంపారని గుర్తు చేశారు. అటువంటి మహనీయుని విగ్రహం ఏర్పాటు చేయడం సంతోషకరమని అన్నారు. కార్యక్రమానికి మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గాదీప్లాల్ చౌహన్, కార్పొరేటర్లు ఇంద్రావత్ రవి నాయక్, నీలా రవి నాయక్, అనిల్ యాదవ్, ఐఆర్ఎస్ దశ్యనాయక్, డాక్టర్ మధుగారు గోర్సిక్ వాడి, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధర్మానాయక్, మీర్పేట్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రామ్ లాల్ నాయక్, బన్సీ లాల్ నాయక్, మాజీ జెడ్పిటిసి కిషన్ నాయక్, ఎస్టీ కార్పొరేషన్ మీర్పేట్ అధ్యక్షులు హాము నాయక్, గిరి, కర్మన్ ఘాట్ ఆంజనేయస్వామి ఆలయ డైరెక్టర్, మీర్పేట్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ శంకర్ నాయక్, బంజారా సేవ సంఘం బడంగ్పేట్ అధ్యక్షుడు రాజేష్ నాయక్, బంజారా సంఘం సభ్యులు గోపాల్ నాయక్, మాన్యా నాయక్, కిషోర్ నాయక్, శ్రీనివాస్ నాయక్, జగన్ నాయక్, గోపి నాయక్, పాండు నాయక్, లాలూ నాయక్, డా కపిల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



ఇల్లందు పట్టణంలో ఏడో వార్డులో గల కమిటీ హాల్ లో నాయి బ్రాహ్మణ సేవా సంఘ సీనియర్ నాయకులు మిరదొడ్డి లక్ష్మీనారాయణ సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిఎస్ఆర్ యువజన నాయకులు ఆవునూరు గణేష్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర నాయకులు గుడివాడ నాగేశ్వరరావు. కంది కొమరయ్య. సారం పెల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

*-ఇల్లందు, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):*

## గాయత్రీ దేవి అలంకరణలో అమ్మవారి దర్శనం



**అంబర్ పేట్, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అంబర్ పేట మహంకాళి అమ్మవారు శుక్రవారం గాయత్రీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు, లక్ష కుంకుమార్చన, హెూమాధి కార్యక్రమాలు జరిగాయి. లక్ష కుంకుమార్చన కార్యక్రమంలో వందలాదిమంది మహిళలు పాల్గొన్నారు. అనంతరం అంబర్ పేట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ పూజారి కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్లు పద్మ, విజయ్ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు నారాయణస్వామి, పద్మావతి డిపి రెడ్డి లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సేవాసమితి చైర్మన్ జ్ఞానేశ్వర్ గౌడ్, వైస్ చైర్మన్ లక్ష్మణ్ గౌడ్, చీఫ్ అడ్వైజర్ దుర్గ ప్రసాద్ రెడ్డి, అధ్యక్షుడు శంకర్ గౌడ్, ఉపాధ్యక్షుడు రంగంపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి బింది మల్లికార్జున్ గౌడ్, కార్యదర్శి చెంగలి సుధాకర్, కార్యనిర్వాహక కార్యదర్శి దోమకొండ కిషోర్, కోశాధికారి గడ్డం శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొని భక్తులకు ఆసౌకర్యం కలకుండా చర్యలు తీసుకున్నారు.

## స్వర్ణ గిరిలో ఉప్పల్ వాకర్స్ సభ్యుల పూజలు



**ఉప్పల్, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** నల్గొండ జిల్లాలోని స్వర్ణ గిరి వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని ఉప్పల్ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు శుక్రవారం సందర్శించి స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం వరంగల్ జిల్లాలోని భద్రకాళి అమ్మవారి దేవాలయాన్ని సందర్శించి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో అన్నపూర్ణ అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ ఎన్. లింగరాజు, మేకల మధుసూదన్ రెడ్డి, జట్ట సుధాకర్, కందికంటి అశోక్ కుమార్ గౌడ్, వాకిటి బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ ఏఈ గా రవికుమార్




**మర్రిపాడు, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** మర్రిపాడు మండల హౌసింగ్ ఏఈ గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎం. రవికుమార్ శుక్రవారం మర్రిపాడు మండల సమావేశం మందిరంలో సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ఎన్ ఆర్ జి ఎస్ సిబ్బందితో సమావేశం నిర్వహించి హౌసింగ్ విధి విధానాల పై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో మండల ఏపీఓ వెంకటనారాయణ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఎనర్జీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



స్వర్గీయ పట్లోళ్ల ఇంద్రారెడ్డి జయంతి సందర్భంగా పాలమాకుల గ్రామంలో ఇంద్రారెడ్డి విగ్రహానికి, కౌకుంట్ల గ్రామంలోని సమాధి వద్ద ఘనంగా పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కార్తీక్ రెడ్డి, కౌశిక్ రెడ్డి, కళ్యాణ్ రెడ్డితో కలిసి మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు జిల్లెలగూడ వెంకటేశ్వర్ల స్వామి టెంపుల్ డైరెక్టర్ మాదారి రమేష్, అనిల్ గౌడ్, జిల్లా విజయ్, శ్యామ్ పాల్గొన్నారు.

*-బాలాపూర్, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):*

# జిల్లా స్థాయిలో సైన్స్ సెంటర్ ను ప్రారంభించాలి

### సిద్దిపేట కలెక్టర్ మను చౌదరి

**సిద్దిపేట, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** సిద్దిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాత భవనంలో అబ్బుర పరిచే విదంగా అత్యున్నత స్థాయిలో సైన్స్ సెంటర్ ఏర్పాటు చేయ్యాలని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి అన్నారు. శుక్రవారం సిద్దిపేట సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లొ జనవిజ్ఞాన వేదిక, జిల్లా సైన్స్ ఫోరం ప్రతినిధులతో కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ, ఈ పాఠశాలలో ఏర్పాటు చేయబోయే సైన్స్ సెంటర్ ఆవశ్యకత, సైన్స్ సెంటర్ ఏవిధంగా రూపొందించారని చూపరులను ఆకర్షించుకునే విదంగా ఉండేటట్లు సైన్స్ సెంటర్లో అన్ని అంశాలతో కూడిన ప్రాజెక్ట్సు వర్కింగ్ మోడల్ గా ఉండాలని తెలిపారు. అంతేకాకుండా వివిధ రకాల సలహాలు, సూచనలు చేశారు. సైన్సు సెంటర్ అనేది



పాఠశాల స్థాయికి, కళాశాల స్థాయికి, సమాజం నుంచి వచ్చే ప్రతి పౌరులు నేర్చుకునే విధంగా సైన్స్ సెంటర్ ఉండాలని అన్నారు. అదేవిధంగా సమాజంలోని అన్ని వర్గాల వారు సైన్స్ సెంటర్ ను సందర్శించి చూసే విధంగా ఉండాలని, చదువుకోని వారికిసైతం విషయ అవగాహన పెంపొందే విదంగా చూడాలని అన్నారు. సైన్స్ సెంటర్ ను సందర్శిస్తే కొత్త శాస్త్రీయ విజ్ఞానాన్ని పొందే విధంగా ఉండాలని సూచించారు. అత్యాధునిక పద్ధతిలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని కలగలుపుకుని ఒక మాడల్ సైన్స్ సెంటర్ గా ఏర్పాటు చేయడానికి అన్ని విధాల సహకారం ఉంటుందని తెలిపారు. దీనికోసం వివిద ప్రాంతాలలో వివిద రకాల సైన్స్ మ్యూజియంలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఒక నివేదిక ప్రకారం జిల్లాలో మాడల్ వన్ గా సైన్స్ సెంటర్ ను తయారికి ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి రామస్వామి, జిల్లా సైన్స్ అధికారి కల్లేపల్లి శ్రీనివాస్, భౌతిక శాస్త్రం ఫోరం, జీవశాస్త్ర ఫోరం, జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో ఘనంగా ప్రేషర్స్ డే



**లోకేశ్వరం, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ డేను, బతుకమ్మ ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ, మోడర్న్ దుస్తుల్లో హాజరయ్యారు. ఈ క్రమంలో వారు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.జూనియర్లు, సీనియర్లు తేడా లేకుండా అందరూ కలిసి చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ గౌతం, అధ్యాపకులు, వెంకటేశ్వర్లు, వినోద్ కుమార్,చిన్నయ్య, విఠల్, మహేందర్, సాయినాథ్, శ్రీధర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బాల వికాస కేంద్రాలు ప్రగతి పథ సోపానాలు

### మంచినీటి కేంద్రాన్ని ప్రారంభించిన పైడాకుల



**గోవిందరావుపేట, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం బుస్సాపూర్ గ్రామంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పాలడుగుల వెంకట కృష్ణ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన మంచినీటి కేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ విచ్చేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ సురక్షిత మంచినీటి కేంద్రాన్ని వినియోగించుకోవాలని కోరారు. అంతేకాకుండా బాల వికాస కేంద్రాలు పల్లెల ప్రగతికి సోపానాలని,బాల వికాస కేంద్రాలు ఇప్పటికే ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రగతి పథంలో నడుస్తుందని అన్నారు. కాగా బాలవికాస కేంద్రాలు ముఖ్యంగా ప్రజలకు సురక్షిత మంచి నీరు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని, అలాగే వితంతువుల సాధికారత, అనాథ పిల్లలను అక్కున చేర్చుకుని ఉచిత విద్య అందించి ప్రయోజకులను చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ సురక్షిత మంచినీటిని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల అభివృద్ధి అధికారి జవహర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి జితేందర్ రెడ్డి, బాల వికాస ఎండి. మదన్ మోహన్ రెడ్డి, ప్రాజెక్టు మేనేజర్ బాల మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పాశం మాధవ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింత క్రాంతి, బేతి దేవేందర్ రెడ్డి, పాలెం యాదగిరి, రాజబాబు, గంప సురేష్, మర్కాల రాజశేఖర్ రెడ్డి, బండపెల్లి శివుడు, దీకొండ భరత్, తుమ్మల శివతో పాటు బాల వికాస మహిళా కేంద్రం సభ్యులు పాల్గొన్నారు.



దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అంబర్ పేట్ మహంకాళి అమ్మవారి గాయత్రి మాత హోమం కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రావుల సుధాకర్ దంపతులు.

*-అంబర్ పేట్, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):*

## కోర్టు యార్డ్ కాలనీలో డ్రైనేజీ ఇబ్బందులు

### సమస్య సమస్య పరిష్కరిస్తానన్న ఎమ్మెల్యే మర్రి



**మల్కాజిగిరి, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి నియోజక వర్గం మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని కోర్ట్ యార్డ్ కాలనీ సమస్యలపై వాసులు శుక్రవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసారు. కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ అస్త వ్యస్తంగా మారి మ్యాన్ వోల్స్ పొంగుతూ రోడ్ల పైకి ప్రవహిస్తుందని, అధికారులు ఎన్ని అభ్యర్థనలు ఇచ్చినా పట్టించుకోవడం లేదని ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎమ్మెల్యే కు వివరించారు. త్వరలోనే కాలనిలో పర్యటించి సమస్యలు తెలుసుకుంటానని డ్రైనేజీ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలనీ వాసుకులకు హామీ ఇచ్చారు.

# కాయకల్ప చికిత్సకు తాండూరు ఆసుపత్రి ఎంపిక

### ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రవిశంకర్



**తాండూరు, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రానికి మారుమూల నియోజకవర్గమైన, కర్ణాటక రాష్ట్రానికి సరిహద్దులో ఉన్న తాండూరు పట్టణ కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దరిమీది రవిశంకర్ ఆధ్వర్యంలో సంబంధిత డాక్టర్లు, వైద్య సిబ్బంది ఆసుపత్రికి సందర్శించిన రోగులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన వైద్య సేవలు అందించడంతో కాయకల్ప బృందం సభ్యులు ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకుని 2023,, 24 సంవత్సరానికి గాను కాయకల్ప కు ఎంపిక చేయడం జరిగింది. గతంలో సైతం రెండు సార్లు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి కాయకల్పకు ఎంపిక కావడం విశేషం. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దరిమీది రవిశంకర్ మాట్లాడుతూ కాయకల్ప బృందం సభ్యులు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని అన్ని వైద్య విభాగాలలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలను అనుసరించి పరిశీలించడం జరిగిందని తెలిపారు. మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వడం, గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం, ఆసుపత్రిని పరిశుభ్రమైన వాతావరణంలో ఉంచడంతో ఆసుపత్రి కాయకల్పకు ఎంపిక కావడం జరిగిందని వెల్లడించారు. ఆసుపత్రి కాయకల్పకు ఎంపిక కావడంతో, ఆసుపత్రి అభివృద్ధి నిమిత్తం, డాక్టర్లకు, వైద్య సిబ్బందికి ప్రోత్సహకంగా కొంత మేరకు అందించడం జరుగుతుందని తెలిపారు. మొత్తానికి రూ. 25 లక్షలు ఆసుపత్రికి మంజూరు అవుతాయని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు, ఆసుపత్రి డాక్టర్లు, వైద్య సిబ్బంది కృషితో ఆసుపత్రి కాయకల్పకు ఎంపిక కావడం జరిగిందని వివరించారు. ఆసుపత్రి కాయకల్పకు ఎంపిక కావడం గర్వించదగ్గ విషయమని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దరిమీది రవిశంకర్ కు, వైద్య సిబ్బందికి నియోజకవర్గంలోని ప్రజలు అభినందనలు తెలిపారు.

## డిజిటల్ సర్వేను తనిఖీ చేసిన కలెక్టర్



**నారాయణపేట, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** డిజిటల్ కుటుంబ సర్వేకు ఎంపిక చేసిన పైలెట్ గ్రామాలు, వార్డుల పరిధిలో ఏ ఒక్క కుటుంబం మిస్ కాకుండా సర్వేను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని 15 వ పైలెట్ వార్డులో కొనసాగుతున్న డిజిటల్ సర్వేను ఆమె ఆకస్మికంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సర్వే ఎలా చేస్తున్నారు? కుటుంబ సభ్యుల వివరాలను ఎలా నమోదు చేస్తున్నారు. కొత్త కుటుంబాల జాబితాను ఎలా తయారు చేస్తున్నారని ఆమె సర్వే బృందాన్ని అడిగి తెలుసుకున్నారు. ఇంతవరకు వార్డులో ఎన్ని కుటుంబాల సర్వే పూర్తయిందని అడిగారు. 15 వ వార్డులోని మొత్తం 246 కుటుంబాలకు గానూ 205 కుటుంబాల సర్వే పూర్తయిందని, ఇంకా 40 కుటుంబాల సర్వే చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ సునీత కలెక్టర్ కు తెలిపారు.

## దుర్గమాత ఆలయంలో సీతక్క పూజలు



**ములుగు, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** జిల్లా కేంద్రములోని రామాలయగుడి ఆవరణంలో నెలకొల్పిన దుర్గామాతను తెలంగాణ రాష్ట్ర గ్రామీణ పంచాయతీ రాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క శుక్రవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ దుర్గామాత కరుణ కటాక్షాలు రాష్ట్ర ప్రజలపై ఉండాలని, అంతేకాకుండా రాష్ట్ర,జిల్లా ప్రజానీకం పాడిపంటలతో, సుఖ శాంతులతో ఉండాలని ఆ దేవత దీవెనలు ఈ రాష్ట్ర ప్రభుత్వంపై ఉండాలని సీతక్క కోరుకున్నానన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఆర్ ఈజిఎస్ పనులలో కూలీల సంఖ్యను పెంచాలి

### అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి



**సిద్దిపేట, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** సిద్దిపేట సమికృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం సిద్దిపేట జిల్లా గ్రామీణాభివృద్ది శాఖ ఆధ్వర్యంలో సంవత్సరంలో జిల్లాలో చేపట్టబోయే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నిర్వహించే పనుల గుర్చి ఎపిఓ, ఈసి, టిఎ, ఈజిఎస్ సిబ్బందికి జిల్లా స్థాయిలో శిక్షణ కార్యక్రమాన్ని సిద్దిపేట జిల్లా సమికృత జిల్లా కార్యాలయ సముదాయంలోని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25 వ సంవత్సరానికి కొత్త పనులు గుర్తించి ప్రారంభించడంతో పాటు గత సంవత్సరంలో చేపట్టిన పనులు ఏవైనా అసంపూర్తి స్థాయిలో ఉంటే వాటి సైతం పూర్తి చెయ్యాలని తెలిపారు. ప్రతి గ్రామంలో చేపట్టబోయే ఎన్ ఆర్ ఈజి ఎస్ పనులలో కూలీల సంఖ్యను పెంచాలని సూచించారు. జాబ్ కార్డు పొందిన ప్రతి లబ్దిదారునికి సకాలంలో పనులను కల్పించాలని, అలాగె గ్రామల్లో నర్సరిలకు స్థల అన్వేషణ చేసుకుని భూమిని చదును చెసి ఎక్కువ శాతం ఈత, తాటి, మొరియా విత్తనాలను సెకరించి ఎర్రమట్టి, నల్లమట్టిలను మోతాదులో సమకూర్చుకోని నారు పోయాలని అన్నారు. మొలచిన మొక్కలను సంవృద్ధి చేసుకున్నట్లైతే అవి వచ్చే వర్షాకాలంలో వనమహోత్సవం కార్యక్రమములో నాటవచ్చని అన్నారు. అలాగే సిద్దిపేట జిల్లాలోని శనిగరం, సింగరాయకొండ, తపాస్ పల్లి జలశయాలలో డిస్ట్రిబ్యూషన్ కెనాల్లను పూడిక తీత, పిచ్చి మొక్కల తొలగింపు ప్రక్రియ కోసం ఇరిగేషన్, ఈజిస్ అధికారులతో కలిసి పనులను పూర్తి చేసెందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామిణాబివృద్ధి శాఖ అధికారి జయదేవ్ ఆర్యా, అడిషనల్ పిడి బాలకృష్ణ, ఎపిడి శివాజీ, క్యాసి లు, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



**మేడిపల్లి, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** శాఖపరమైన మరమ్మత్తులు కొత్త సర్వీస్ విడుదల, రహదారి విస్తరణ పనుల కారణంగా 11కేవీ సాయి ప్రియాకాలనీ ఫీడర్ నుండి 33/11కేవీ పర్వతాపూర్ సబ్ స్టేషన్ పరిధలో ఈ నెల 5వ తేదీ శనివారం ఉదయం 11గంటల నుండి 11:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు పీర్జాదిగూడ ఏ ఈ ఆర్ సత్యనారాయణ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఆ సమయంలో సాయి ప్రియ, దివ్య నగర్ ఫేస్ 1 అండ్ 2, సుప్రభాత్, ఎం బి ఆర్ నగర్,భద్రత రెడ్డి వెంచర్, వరకు 11కెవి చెన్నారెడ్డి తోట ఫీడర్ నుండి 33/11కెవి పీర్జాదిగూడ సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. ఆ సమయంలో చెన్నారెడ్డి తోట కాలనీ,రామ్ చందర్ సింగ్ కాలనీ, మానస నగర్, హరి హర సౌక్య, మొదలగు కాలనీలలో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. వ్యాపారస్తులు వినియోగదారులు తమ సిబ్బందితో సహకరించాలని పిర్జాదిగూడ ఏ ఈ ఆర్ సత్యనారాయణ రెడ్డి తెలిపారు.

### అధ్వాన్నంగా రహదారులు...

# కబ్జాల పాలైన ఫుట్ పాత్ లు

### పాలకుల నిర్లక్ష్యంతో ప్రమాదంలో ప్రజల ప్రాణాలు



**మైదుకూరు, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** పట్టణం లోని నాలుగు ప్రధాన రోడ్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోని నేషనల్ హైవే, రోడ్లు భవనాలు శాఖ ఆధీనంలో ఉండడంతో బ్రిడ్జి లు, రోడ్లు గుంతల మయంతో ప్రజలు ప్రమాదంలో ఉన్నా స్పందించే నాథుడే లేదని రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవి.రమణ అన్నారు. శుక్రవారం మైదుకూరు పట్టణం బద్వేల్ రోడ్డులోని మార్కెట్ సర్కిల్ సహకార బ్యాంక్ దగ్గర దెబ్బతిన్న బ్రిడ్జిని మైదుకూరు పట్టణ రైతు సేవాసమితి నాయకులు కె.రామ్మోహన్, దాశ రెడ్డి సుబ్బరాయుడు, మిద్దె వెంకటేష్ లతో కలిసి పరిశీలించిన రమణ మాట్లాడుతూ గత రెండు నెలలుగా బ్రిడ్జిలు దెబ్బతిని ప్రమాదంలో ఉన్న పాలకులు గాని, అధికారులు గాని స్పందించలేదని మైదుకూరు పట్టణంలోని నాలుగు ప్రధాన రోడ్లు ఎన్ హెచ్, ఆర్ అండ్ బి శాఖల ఆధీనంలో ఉండడంతో మైదుకూరు పట్టణ పాలకులు, అధికారులు కేవలం దుమ్ముదూలి క్లీన్ చేసుకునే వరకే పరిమితం అవుతున్నారని అలాగే ప్రధాన రోడ్ల సైడ్ ఉన్న డ్రైనేజీ కాలువలను వ్యాపారులు పూర్తిస్థాయిలో ఆక్రమించి డ్రైనేజ్ దాటి పది నుంచి 20 అడుగుల రోడ్లు ఆక్రమించినా అధికారులు, పాలకులు స్పందించకపోవడంతో ప్రజలు ప్రధాన రోడ్ల పైన ప్రయాణం చేయాలంటేనే చాలా ఇబ్బందిగా ఉందని కావున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖ లైన నేషనల్ హైవే , ఆర్ అండ్ బి.అధికారులు వెంటనే స్పందించి మైదుకూరు పట్టణంలో ప్రధాన రోడ్ల పైన ఉన్నటువంటి వంతెనల డ్యామేజ్ ని, రోడ్ల గుంతలు డ్రైనేజీల ఆక్రమణపై స్పందించి చర్యలు చేపట్టాలని లేకపోతే రైతు సేవాసమితి పట్టణ ప్రజలతో కలిసి దశలవారి నిరసన కార్యక్రమాలు చేపడుతుందని రైతు సేవాసమితి జిల్లా అధ్యక్షులు ఏవి.రమణ తెలిపారు.

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



**మేడిపల్లి, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ 5వ డివిజన్ కి సంబంధించిన సీఎం సహాయనిధి చెక్కులను పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ అమర్ సింగ్, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం సహాయ నీది ఆపద సమయంలో ఆపద్బాంధవుడిగా ఆదుకుంటుందని తెలిపారు. వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆసరాగా నిలుస్తూ ఆరోగ్య భరోసాను కల్పిస్తుందని, పేదల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలను పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి, బొడిగే స్వాతి కృష్ణ గౌడ్, సీనియర్ నాయకులు యాసారం మహేష్, కో ఆప్షన్ సభ్యులు జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# డేవిడ్ రీస్ లో బొజ్జల భవనం ప్రారంభం

## ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**తిరుపతి, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** డేవిడ్ రీస్ హాస్పిటల్ లో బొజ్జల భవనంను ప్రారంభం ప్రారంభోత్సవ కార్యక్రమానికి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి భవనమును ప్రారంభించారు . శుక్రవారం ఏర్పేడు లోని డేవిడ్ రీస్ హాస్పిటల్ లో ఒక్క భవనంకు బొజ్జల భవనం అనే పేరుతో ఉన్న భవనానం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానించి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి చేతుల మీదుగా బొజ్జల భవనాన్ని ప్రారంభించామని డేవిడ్ రీస్ హాస్పిటల్ ట్రస్ట్ జనరల్ సెక్రటరీ ఎలమంచిలి ప్రవీణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ జనరల్ సెక్రటరీ ఎలమంచిలి ప్రవీణ్ మాట్లాడుతూ 1970 వ సంవత్సరంలో ప్రారంభమైన ఈ ఆసుపత్రి దాదాపు 20 వేల



మందికి సేవలను అందించినట్లు మరియు ఆ సేవలకు బొజ్జల కుటుంబం మూడు తరాలుగా ఎమ్మెల్యే తాత, బిజీ సుబ్బరామిరెడ్డి తదనంతరం ఎమ్మెల్యే తండ్రి, బొజ్జల గోపాల కృష్ణారెడ్డి ఈ ట్రస్ట్ కి అధ్యక్షులుగా ఉంటూ ఎనలేని సేవలు అందించారు. ఇప్పుడు అదే విధంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తోడ్పాటును అందిస్తునారని ప్రవీణ్ అన్నారు. అనంతరం ఏర్పేడు లోని మెర్సీ క్లినిక్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మా తాత, తండ్రి ఈ ఆసుపత్రికి ఎనలేని సేవలు అందించారని నేను కూడా ఈ ఐదు సంవత్సరాలలో ఈ ఆసుపత్రి అభివృద్ధికి తోడ్పాటున అందిస్తానని హామీ ఇచ్చారు. డి ఎల్ ఆర్ హెచ్ ఆసుపత్రి జనరల్ ఆసుపత్రిగా మార్చడం, అన్ని జబ్బులకు వైద్య సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైబిఎస్ఎస్ అధ్యక్షులు డాక్టర్ శంకర్ ప్రసాద్ రెడ్డి,ఫౌండర్ మెంబర్ బైకిరెడ్డి, డేవిడ్ రీస్ ఆసుపత్రి డైరెక్టర్ ఏంరీస్ రీస్, డాక్టర్ స్వాతి కరణం, డాక్టర్ ప్రతాప్ నాయుడు, విన్సెంట్ తదితరులు పాల్గొన్నారు.




పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లోని సాయిప్రియ నగర్ రోడ్ నెంబర్ 1లో నూతనంగా శ్రీ సమృద్ధి అమృతాలయ టీ పాయింట్ ను పిఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యాజమాన్యం సభ్యులు పవన్, సాల్మన్, సాగర్, హర్ష, సురేష్, అరుణ్, డ్యానీ, తదితరులు పాల్గొన్నారు.

*–పీర్జాదిగూడ, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):*

## తిరుపతి మున్సిపల్ ఆర్ ఓ గా పుల్లగూర రవి



**తిరుపతి, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** తిరుపతి నగరపాలక సంస్థ ఆర్.వోగా పుల్లగూర రవి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక సచివాలయ విభాగపు సూపరింటెండెంట్ గా విధులు నిర్వహిస్తున్న రవిని నగరపాలక సంస్థ రెవెన్యూ ఆఫీసర్ –2 గా బాధ్యతలు అప్పగిస్తూ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు ఈ మేరకు ఆయన శుక్రవారం ఆర్వో టు గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన రాష్ట్ర అధికార ప్రతినిధి గుండ్రాజు సుకుమార్ రాజు కలిసి అభినందనలు తెలియజేశారు

## అరుదైన శస్త్ర చికిత్స విజయవంతం

**రాయచోటి, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** అన్నమయ్య జిల్లా రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన శాస్త్ర చికిత్స చేసిన వైద్యులు. కడుపు నొప్పి తాగలేక ఆసుపత్రికి వచ్చిన శంకరమ్మ (45) అనే మహిళ పరీక్షించి కడుపులో నుంచి దాదాపు నాలుగు కిలోల గడ్డను వెలికి తీసిన వైద్యులు డాక్టర్ మహేశ్వరరాజు, డాక్టర్ వెంకట శివ, డాక్టర్ అనిల్. రోగి ఆరోగ్యంగా ఉండడంతో వైద్యులకు కృతజ్ఞతలు తెలిపిన బంధువులు. శంకరమ్మ మహిళ రోగి రక్తహీనత కడుపునొప్పితో బాధపడుతూ ఉండడంతో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి నందు వైద్యులు కడుపులో గడ్డ ఉందనినే గుర్తించి దాదాపు నాలుగు కేజీల గడ్డను శస్త్ర చికిత్సనిర్వహించి, విజయవంతంగా ఆపరేషన్ పూర్తి చేశారు. ఈ సందర్భంగా రోగి బంధువుల ఆసుపత్రి వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**పెబ్బేరు, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఏఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. పెబ్బేరు మండలం రాంపురం నుంచి శుక్రవారం మధ్యాహ్నం రాంపురం గ్రామానికి చెందిన ట్రాక్టర్ ఇసుకను తరలిస్తుండగా పెబ్బేరు పోలీస్ సిబ్బంది ట్రాక్టర్‌ను ఆపి ఇసుక తరలింపునకు అనుమతి పత్రాలు చూయించాలని అడిగారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తుండటంతో పట్టుకుని పెబ్బేరు పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. రాంపురం గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ బోయ రాజేష్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

## స్కానింగ్ కేంద్రాలు నిబంధనలు పాటించాలి



**హైదరాబాద్, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** కింగ్ కోటి పరిధిలోని అన్ని స్కానింగ్ కేంద్రాల యజమానులు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సీనియర్ ప్రజా ఆరోగ్య అధికారి డాక్టర్ సాయి బాబా యాదవ్ వెల్లడించారు. ఆకస్మిక తనిఖీలో భాగంగా సీనియర్ ప్రజా ఆరోగ్య అధికారి డాక్టర్ సాయి బాబా యాదవ్ కింగ్ కోటి పరిధిలోని డి.బి.ఆర్ మిల్స్, నారాయణగూడ కు పర్యటించి ప్రైవేట్ స్కానింగ్ కేంద్రాలను సందర్శించారు. స్కానింగ్ కేంద్రాల పనితీరును పరిశీలించారు. వైద్యశాఖ నిబంధనల ప్రకారం అనుమతులు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అనుమతులు తీసుకోకుండా స్కానింగ్ కేంద్రాలను కొనసాగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం స్కానింగ్ కేంద్రాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. నిబంధనలు పాటిస్తూ రికార్డులు నమోదు చేయాలని పేర్కొన్నారు.

# ప్రొద్దుటూరు ఎగ్జిబిషన్ లో తొలి రోజే తూట్లు

**ప్రొద్దుటూరు, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** దసరా ఉత్సవాలలో మైసూరు తర్వాత అంతటి ప్రఖ్యాతిగాంచిన ప్రొద్దుటూరులో దసరా సందర్భంగా ప్రొద్దుటూరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను శుక్రవారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రారంభించారు . మొదటి రోజే ఎగ్జిబిషన్ గుత్తేదారులు మున్సిపల్ నిబంధనలకు తూట్లు పొడిచారు. మున్సిపల్ గెజిట్ ప్రకారం ప్రవేశ రుసుము 25 రూపాయలు వసూలు చేయాల్సి ఉండగా మొదటి రోజున 30 రూపాయలు వసూలు చేయడం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఒకపక్క వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరో పక్క టిడిపి నాయకులు జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి ప్రొద్దుటూరు ఎగ్జిబిషన్లో ప్రజలకు గెజిట్ ప్రకారం ఉన్న ధరలను ఉంచాలని పదే పదే ప్రజలకు అవగాహన కల్పిస్తుంటే, గుత్తేదారులు మాత్రం అవేమీ పట్టించుకోకుండా మొదటి రోజే ప్రవేశ రుసుము 30 రూపాయలు అమ్మడం ఏమిటని ప్రజలు గుసగుసలాడుతున్నారు. దీనిపై తక్షణమే మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే లేదా జిల్లా



ఉన్నతాధికారులు ప్రొద్దుటూరు లోని ఎగ్జిబిషన్ పై దృష్టి పెట్టి ప్రజలకు భారం పడకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# పంపిణీలో ప్రమాదానికి గురైన మహిళా పోలీస్

## పరామర్శించిన కలెక్టర్
## 50 వేలు అందజేత

**రాయచోటి, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** రాజంపేట డివిజన్ సుండుపల్లి మండలం పొలిమేరపల్లి గ్రామ సచివాలయంలో మహిళా పోలీస్ గా విధులు నిర్వహిస్తున్న ఏ.వరలక్ష్మి అక్టోబర్ 1న పింఛను పంపిణీ నిమిత్తం వెళుతుండగా అనుకోకుండా ప్రమాదానికి గురి కావడం జరిగింది. ఈ విషయాన్ని సుండుపల్లి మండల ఎంపీడీవో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి దృష్టికి తీసుకురావడం జరిగింది. అనంతరం



సదరు మహిళా పోలీసును చికిత్స నిమిత్తం రాయచోటి నందలి సాయి ప్రశాంత్ హాస్పిటల్ లో చేర్పించి చికిత్స అందించడం జరుగుతోంది. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి స్థానిక సాయి ప్రశాంత్ హాస్పిటల్ కి వెళ్లి ప్రమాదానికి గురైన మహిళా పోలీస్ వరలక్ష్మిని పరామర్శించి ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఆమెకు అందుతున్న వైద్య చికిత్స వివరాల గురించి సంబంధిత వైద్యులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం తరఫున రూ.50వేల సహాయాన్ని కలెక్టర్ అందజేశారు.

# కాప్రాలో యధేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

**కాప్రా, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** కాప్రా జీహెచ్ఎంసి సర్కిల్ పరిధిలో కొత్తగా చేపడుతున్న నిర్మాణాలు టౌన్ ప్లాన్ నియమాలు పాటిస్తున్న పరిస్థులు కలిపించవు.. అక్రమార్కులు రోడ్లను కూడ వదలటం లేదు. కబ్జాలు చేస్తూ వాటిపై నిర్మాణాలు చేస్తున్నారు. నియమ నిబంధలను ఉల్లంఘిస్తున్నా పట్టించుకునే వారు కనిపించరు. కాప్రా సర్కిల్ నేతాజీనగర్ హైటెన్షన్ రోడ్డులో వెలుస్తున్న వ్యాపార భవనాలకు అడ్డు అదుపు లేదు. తీసుకున్న అనుమతులకు చేస్తున్న నిర్మాణాలకు ఎక్కడ పొంతన ఉండదు. మాస్టర్ ప్లాన్



నియమాలకు విరుద్ధంగా రోడ్లపైనే వ్యాపార భవనాలు వెలుస్తున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికుల నుంచి ఆరోపణలు ఉన్నాయి. అక్రమాలకు పాలుపవుతున్న వారిని ప్రశ్నిస్తే తనకు రాజకీయ పలుకుబడి ఉంది అని మంత్రులు ఎమ్మెల్యే లు మాకు దగ్గరగా ఉంటారని దబాయింపులతో ఇక్కడ చలామణి నడుస్తుంది. నేతాజీ నగర్, ఏ ఎస్ రావు నగర్, సైనిక్ పురీ హైటెన్షన్ రోడ్డు వెంట చట్టాలను ఉల్లంఘిస్తూ జరుగుతున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.

# ఉత్తమ సేవలకు అత్యుత్తమ సేవా పురస్కారం

**రాయచోటి, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** ప్రభుత్వ జూనియర్ కళాశాల, వీరబల్లి తెలుగు అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జి.రఘురామయ్యకు యోగవేమన యూనివర్సిటీ ఉమ్మడి కడప జిల్లా నందు యోగి వేమన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే కృష్ణారెడ్డి చేతుల మీదుగా "ఉత్తమ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్" గా అవార్డు ఇవ్వడం జరిగింది. యూనివర్సిటీ కోఆర్డినేటర్ వెంకట్రామి రెడ్డి మాట్లాడుతూ వీరబల్లి జూనియర్ కళాశాల నందు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలలో అవగాహన, కళాశాల యందు పరిశుభ్రత, చెట్ల పెంపకం "స్పెషల్ క్యాంపు" నిర్వహించి విద్యార్థులను చైతన్యవంతులుగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. అవార్డు గ్రహీత రఘురామయ్య మాట్లాడుతూ గతంలో కూడా అన్ని రంగాలలో కళాశాల ముందంజలో నడపడం వల్ల అన్నమయ్య జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా "ఉత్తమ సేవా పురస్కారం" అందుకోవడం జరిగిందని ఈ



పురస్కారాలు మరింత బాధ్యతను పెంచుతాయని తెలియజేశారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** ప్రతి ఒక్కరి జీవితంలో యోగా భాగస్వామ్యం కావాలని, యోగా మన మనస్సునే కాదు, శరీరాన్ని కూడా ఆరోగ్యంగా ఉంచుతుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ముదిరాజ్ భవన్ లో తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 5వ రాష్ట్రస్థాయి యోగ పోటీలను శుక్రవారం ఆయన లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శారీరక మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, ఆరోగ్యాన్ని పొందడం, జీవన నాణ్యతను మెరుగుపరచడం వంటి అనేక ప్రయోజనాల కారణంగా యోగ ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిందని తెలిపారు. పాఠశాల స్థాయి నుండి యోగాపై శ్రద్ధ పెరిగేలా కృషి చేయాలని కోరారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన యోగ అభ్యాసనాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, తులసీదాస్, కుమార్, అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్ రావు, ప్రధాన కార్యదర్శి కృపాకర్, జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్, ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ నిజామాబాద్ బహిరంగ సభకు వెళుతున్న క్రమం లో వారికి మేడ్చల్ ఔటర్ రింగ్ రోడ్డు వద్ద ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డీసీసీ హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి వజ్రేష్ యాదవ్, మాజీ శాసన సభ్యులు మలిపెద్ది సుదీర్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, పాల్గొన్నారు.

*–పీర్జాదిగూడ, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):*

## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్




**అశ్వారావుపేట, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** అశ్వారావుపేట మండలంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఆసుపత్రిలో పలు రికార్డులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను అక్కడ చికిత్స పొందుతున్న వారిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే వారి పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి మంచి వైద్యం అందించాలని వైద్యాధికారులను జిల్లా కలెక్టర్ సూచించారు.

## టీపీసీసీ అధ్యక్షుడికి ఘన స్వాగతం



**మేడ్చల్, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** టీపీసీసీ అధ్యక్షులుగా నూతనంగా బాధ్యతలు తీసుకున్నా ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ టీపీసీసీ గా తొలిసారి నిజామాబాద్ జిల్లా పర్యటనకు వెళ్తున్న సందర్భంగా మార్గ మధ్యలో మేడ్చల్ పట్టణములో అంబేద్కర్ విగ్రహం దగ్గర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ యొక్క కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్దక్ష్యులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి వజ్రేష్ యాదవ్,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డిలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**కామారెడ్డి, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ కమిషనర్ తో కలిసి బతుకమ్మ సంబరాలు ఘనంగా ఆరంభించారు. ఈ కార్యక్రమంకు మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ ముఖ్య అతిథిగా హాజరై బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయంలో బతుకమ్మ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బందితో కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ బతుకమ్మను ఆడారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రతి ఇంట్లో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించుకుంటారని బొడ్డెమ్మతో మొదలుకొని ఎంగిలిపువ్వు బతుకమ్మ, సద్దుల బతుకమ్మ. తొమ్మిది రోజుల పాటు భక్తి శ్రద్ధలతో అత్యంత వైభవంగా రంగు రంగుల పూలతో ప్రతి ఆడపడుచు బతుకమ్మను పేర్చి బతుకమ్మ ఆడుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఖజానా లూటీ చేసింది
- రాష్ట్ర ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల
- రుణమాఫీ రైతు బంధు సకాలంలో అందజేయాలి
- తులం బంగారం ఎప్పుడు ఇస్తారు: ఎమ్మెల్యే చింతా ప్రభాకర్




**సంగారెడ్డి, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ప్రజలుకు అరు గ్యారంటీలను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అమలు చేసి నిరూపించారని తెలంగాణ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల అన్నారు. శుక్రవారం గాంధీ చౌక్ 26 వార్డులో మహాలక్ష్మి పథకం ప్రారంబించారు. లబ్ది దారులకు పాత్రలను అందజేశారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిధులుగా టిజిఐసిసి చైర్మన్ నిర్మల స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్ర ఖజానా పూర్తిగా లూటీ చేసిందని అందుకే సంక్షేమ పథకాలు అమలు చేయడం ఆలస్యంగా జరుగుతుందని అన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ మాటలు కోటలు దాటిన అమలు మత్రం గడుపదాటడం లేదనీ పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం బి అర్ ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ చైర్మన్ అపర్ణ శివరాజ్ పాటిల్, వైస్ చైర్మన్ చింతా గోపాల్,మున్సిపల్ కమిషనర్, సిడి సి చెర్మేన్ రామి రెడ్డి.మార్కెట్ చైర్మన్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాతకు వస్త్రాలు సమర్పించిన రవి



**వరంగల్, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని 39 వ డివిజన్ లో దేవి శవన్నవరాత్రుల మహోత్సవంలో భాగంగా శుక్రవారం రోజున దేవీ నవరాత్రులు బొమ్మల గుడి దేవాలయంలో అమ్మవారికి బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నే రవీందర్ వస్త్రాలు సమర్పించినారు ఈ కార్యక్రమంలో విగ్రహ దాత కత్తి లావణ్య-దేవేందర్ గౌడ్ బిజెపి 39 డివిజన్ అధ్యక్షుడు బోరిగం నాగరాజు బొమ్మల గుడి ఉత్సవ కమిటీ, అర్చకులు శంకర్ అమ్మవారి దీక్ష తీసుకున్న భక్తులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ అభివృద్ధికి కృషి



**సికింద్రాబాద్, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** కంటోన్మెంట్ నియోజక వర్గం అభివృద్ధి ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తానని ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో ప్రవేశ పెట్టనున్న కుటుంబ గుర్తింపు డిజిటల్ కార్డును కంటోన్మెంట్ కేంద్రంగా ప్రారంభించటం పట్ల ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. నియోజకవర్గం ప్రజల తరపున ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్బంగా భారీ గజమాలతో దుడ్డు సత్యనారాయణ ఎమ్మెల్యేను సత్కరించారు. కార్యక్రమంలో బద్రీనాథ్ యాదవ్, శ్రీరామనంద్, అశోక, సురేఖ, దానాశ్రీ, దర్గా రవి, సాంబ శివ, రామకృష్ణ, మహిందర్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## దుర్గామాతకు నీలం దంపతుల పూజలు



**పటాన్ చెరు, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ నేత నీలం మధు దంపతులు దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పటాన్ చెరు మండలం చిట్కుల్ గ్రామంలోని తన ఇంటి ఆవరణలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాన్ని దర్శించుకుని వారు దుర్గామాతకు పూజలు నిర్వహించారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ చెడుపై మంచి విజయం సాధించడానికి ప్రజలు దేవినవరాత్రులు నిర్వహించి విజయదశమి జరుపుకుంటారని అన్నారు. అమ్మవారు ఈ దేవినవరాత్రులలో వివిధ అలంకారాలతో భక్తులకు కోరిన కోరికలు తీర్చే దేవతగా కొలువుదీరుతారని ఆయన చెప్పారు. భక్తులు దేవి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తే సమాజంలో చెడుపై మంచి విజయం సాధిస్తుందని విశ్వశిస్తారని నీలం మధు తెలిపారు.

# అన్నపూర్ణేశ్వరిగా భద్రకాళి అమ్మవారు



**వరంగల్, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** వరంగల్ నగరం లోని శ్రీ భద్రకాళి దేవస్థానంలో దేవిశరన్నవరాత్రులు రెండవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం గంటలు 4 గంటలకు నిత్యహ్నికం నిర్వర్తించిన పిమ్మట అర్చకులు అమ్మవారిని అన్నపూర్ణేశ్వరిగా అలంకరించారు. ఈ రోజు అమ్మవారికి ఉదయం బ్రహ్మచారిణి, సాయంకాలం దేవజా దుర్గా క్రమాలలో పూజారాధనలు జరిపారు. ఉదయం మకర వాహన సేవ సాయంకాలం చంద్రప్రభ వాహన సేవ పై ఊరేగించారు. కార్యక్రమాలకు ఉబయధాలుగా డాక్టర్ పోతాని రాజేశ్వర ప్రసాద్- డాక్టర్ లలితాదేవి దంపతులు, సూర్యకుటీర్ అధినేతలు తంగళ్ళపల్లి తిరుమలదేవి సంపత్ కుమార్, హర్షవర్ధన్-డాక్టర్ మానస, కుమారి వైష్ణవి, నూకల శ్రీనివాస్ రెడ్డి శైలజ దంపతులు, అభిషేక్ రెడ్డి, నీలారెడ్డి, బాలచంద్ర హెూళ్ళ-రేణుఖ దంపతులు, చంద్రశేఖర శెట్టి-జ్యోతి దంపతులు, కొప్ప నాగరాజా శెట్టి-ప్రభావతీ దంపతులు, అన్నపశెట్టి-హేమ దంపతులు, సందీప్ శెట్టి- నమ్రత దంపతులు, నాగభూషణం- శ్రీదేవి దంపతులు తదితరులు పాల్గొన్నారు. శుక్రవారం తొగుట ఆశ్రమం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామివారు దేవాలయానికి విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన స్వామి వారికి దేవాలయ కార్యనిర్వాహణాధికారి కె. శేషు భారతి, ప్రధాన అర్చకులు భద్రకాళి శేషులు పూర్ణకుంభం, మంగళ వాద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. శ్రీ మాధవానంద సరస్వతి స్వామి అమ్మవారి పూజనంతరం దేవాలయ ప్రాంగణంలో భక్తులను ఉద్దేశించి తమ అనుగ్రహ భాషణం చేశారు. వందలాదిగా భక్తులు స్వామి వారు తమ అనుగ్రహ భాషణం చేస్తున్నంత సేపు ఒక దివ్యానుభూతికి లోనయ్యారు. అమ్మవారిని మాజీ ఎంఎల్ఏలు దాస్యం వినయభాస్కర్, నన్నపూనేని నరేందర్ లు దర్శించుకున్నారు. సాయంకాలం నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా హరికథ, భక్తి సంగీతం, కర్నాటక సంగీతం, కూచిపూడి నృత్యాలు భక్తులను ఎంత గానో అలరించాయి.

# టీటీడీ డైరీలు, క్యాలెండర్ల ఆవిష్కరణ

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



**తిరుమల, అక్టోబర్ 04 (నిఘా న్యూస్):** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో మొదటి రోజైన శుక్రవారం రాత్రి స్వామివారి దర్శనానంతరం ఆలయంలోని రంగనాయకుల మండపంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు టీటీడీ ముద్రించిన 2025వ సంవత్సరం డైరీలు, క్యాలెండర్లను ఆవిష్కరించారు. 12 పేజీల క్యాలెండర్లు 13.50 లక్షలు, పెద్ద డైరీలు 8.25 లక్షలు, చిన్నడైరీలు1.50 లక్షలు,టేబుల్ టాప్ క్యాలెండర్లు 1.25 లక్షలు, శ్రీవారి పెద్ద క్యాలెండర్లు 3.5 లక్షలు, శ్రీ పద్మావతి అమ్మవారి పెద్ద క్యాలెండర్లు 10 వేలు,శ్రీవారు-శ్రీపద్మావతి అమ్మవారి క్యాలెండర్లు 3 లక్షలు,6 షిట్ క్యాలెండర్లు 50 వేలు,టీటీడీ స్థానిక ఆలయాలు 10 వేలు, తెలుగు పంచాంగం క్యాలెండర్లు 2.50 లక్షల కాపీలను టీటీడీ ముద్రించింది. రాష్ట్ర దేవదాయ శాఖ అమాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి,టీటీడీఈవో జయ శ్యామల రావు,అదనపు ఈవో వెంకయ్య చౌదరి, ఇతర ప్రముఖులు అధికారులు పాల్గొన్నారు. కాగా 2025 టీటీడీ డైరీలు, క్యాలెండర్లు అక్టోబరు 5వ తేదీ నుండి తిరుమల, తిరుపతిలో అందుబాటులో ఉంటాయి. అక్టోబరు రెండో వారం నుండి ఇతర ప్రాంతాల్లో భక్తులకు అందుబాటులో ఉంటాయి.

# బాధిత కుటుంబానికి బ్లడ్ డోనర్స్ సాయం



**ఏటూరునాగారం, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం శంకరాజుపల్లి గ్రామానికి చెందిన మంతెన మానస, సుమన్ ల చిన్న కుమారుడు గగన్(3) పాముకాటుకి గురై ఎంజియం హాస్పిటల్ వరంగల్ లో వైద్యం తీసుకుంటూ గురువారం కన్నుమూశాడు. బాలుడి శవాన్ని అంబులెన్స్ లో స్వగ్రామంకు తరలించారు. కాగా గ్రామంలో మృతుడి తల్లిదండ్రులు దీన స్థితిలో ఉండి పలువురి సహాయం కోరగా స్పందించిన ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ సహాయనిధి ఆధ్వర్యంలో దాతల సాయంతో సమాకూర్చి అట్టి డబ్బును శుక్రవారం శంకరాజపల్లిలోని వారి ఇంటి వద్దకువెళ్లి నగదుగా అందించారు. ఈ నగదు సాయం అందించిన దాతలకు బ్లడ్ డోనర్స్ అధ్యక్షులు సయ్యద్ వహీద్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ డోనర్స్ మహమ్మద్ మున్నా, కార్యదర్శి మల్యాల పవన్, తాటి నీలాద్రి, పల్నాటి శరత్, దునికి నవీన్, రెడ్డి రాకేష్,తాటి వంశీ, రెడ్డి రామ్, పలక యశ్వంత్, అల్లంల చంటి యాదవ్, అత్కూరి రాంబాబు, అత్కూరి రవి గ్రామస్థులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం



**కామారెడ్డి, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఒకరు అదృశ్యమైనట్లు పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. వివరాలోకి వెళితే ఇలా ఉన్నాయి రాజీవ్ నగర్ కాలనీకి చెందిన ఏలేటి అచ్యుత్ కుమార్ (50) అనే వ్యక్తి ఈనెల 3 న బయటకు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుండి వెళ్లి,ఇప్పటివరకు ఇంటికి రాలేదని అతని ఫోన్ నెంబర్ కు ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ రావడంతో, అతని భార్య అయిన ఏలేటి లలిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఆచూకీ తెలిస్తే పట్టణ పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని కోరారు.

## కాంగ్రెస్ నేత నూకల మృతి



**డోర్నకల్, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు నూకల నరేష్ రెడ్డి శుక్రవారం మధ్యాహ్నం కన్నుమూశారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం పురుషోత్తమయగూడెం గ్రామానికి చెందిన ఆయన గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ క్రమంలోనే హైదరాబాద్ లోని ఓ ప్రముఖ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ నరేష్ రెడ్డి మృతి చెందారు.డోర్నకల్ నియోజకవర్గ రాజకీయాల్లో క్రియాశీలకంగా పనిచేసిన ఆయన 1994లో డోర్నకల్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా ఎమ్మెల్యే పదవికి పోటీ చేశారు. 1999లో తెలుగుదేశం పార్టీలో చేరీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారు.రెండు సార్లు కూడా కాంగ్రెస్ అభ్యర్థి అయిన రెడ్యానాయక్ చేతిలో ఓడిపోయారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ముందు బిఆర్ఎస్ చేరిన ఆయన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. ఖమ్మం జిల్లా టీఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జిగా కూడా పనిచేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రేవంత్ రెడ్డి ఆహ్వానంతో చేయి పార్టీలోకి వెళ్లారు. డోర్నకల్ రాజకీయాల్లో క్రియాశీలకంగా పనిచేసిన ఆయన మరణం పార్టీకి తీరంలోటు అని పట్టణ నాయకులు కన్నీటిపర్వంతమయ్యారు ఈ సందర్భంగా మాజీ సర్పంచి మాద శ్రీనివాస్ మాట్లాడుతూ స్నేహ యూత్ స్థాపించి నాటి నుంచి నేటి వరకు నరేష్ రెడ్డితో దగ్గర సంబంధం అని నా రాజకీయంగా తన వంతు కృషి చేశారని పేర్కొరు. ఈరోజు తన మరణం నేను జీర్ణించుకోలేకపోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ వైస్ చైర్మన్ కోటిలింగం, మాజీ సర్పంచి మాదా శ్రీనివాస్, ఎల్లావుల హరికృష్ణ, రెడ్డబోయిన శంకర్, కాల మహేందర్ జైన్, సాధనాల వెంకటేశ్వర్లు, ప్రవీణ్, వీరస్వామి, కొత్త యాకేష్, రాం కోటేష్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


## గాయత్రీ దేవిగా అమ్మవారి దర్శనం



**పెబ్బేరు, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** పెబ్బేరు పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో దేవి శరన్న నవరాత్రుల ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. రెండవ రోజు శుక్రవారం అమ్మవారు శ్రీ గాయత్రి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. అనంతరం అమ్మవారికి కుంకుమార్చనతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# 100 రోజులలో "యార్లగడ్డ"సేవలు అభినందనీయం: "ఆళ్ళ"

## రంగన్నగూడెంలో ప్రత్యేక పూజలు



**గన్నవరం, సెప్టెంబర్ 04 (నిఘా న్యూస్):** గన్నవరం నియోజకవర్గంలో ఎన్.డి.ఏ ప్రభుత్వం 100 రోజుల పాలనలో గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు నియోజకవర్గ అభివృద్ధికి చేసిన కృషి అభినందనీయమని సీనియర్ టి.డి.పి నేత, సాగు నీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు జన్మదినం సందర్భంగా శుక్రవారం ఉదయం రంగన్నగూడెంలో దేవి నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాత విగ్రహం దగ్గర గ్రామ ప్రముఖులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, గ్రామ ఎం.పి.టి.సి సభ్యులు పుసులూరు లక్ష్మినారాయణ తదితరులు గత ఎన్నిక సమయంలో "యార్లగడ్డ ప్రకటించిన సూపర్ సిక్స్ పధకాలు దిగ్విజయముగా అమలు జరగాలని దుర్గామాతను వేడుకొంటూ ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఇదే విషయమై శుక్రవారం సాయంత్రం రంగన్నగూడెం నుండి ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ యార్లగడ్డ వెంకట్రావు గత 100 రోజులలో కఠోరమైన శ్రమ చేసి వివిధ శాఖల అధికారులతో 50 పైగా సమీక్ష సమావేశాలు నిర్వహించి నియోజకవర్గంలో అభివృద్ధికి అవిరళకృషి చేశారని అన్నారు. యార్లగడ్డ ప్రకటించిన సూపర్ సిక్స్ లో భాగంగా బాపులపాడు మండలానికి ఎంతో ఉపయోగమైన మల్లవల్లి పారిశ్రామికవాడ అభివృద్ధిలో భాగంగా అశోక్ లేలాండ్ కంపెనీని తిరిగి ఇక్కడకి తీసుకుని రావటానికి తమిళనాడులోని హొసూరుకు స్వయంగా వెళ్ళి దాని పునరుద్ధరించారని, ఏలూరు కాలువ 60 వేల ఆయకట్టుకు బందారుగూడెం 137 కి.మీ పోలవరం కుడికాలువ నుండి గోదావరి జలాలను తీసుకొనివచ్చే లింకు ఛానల్ కు 2015సం.లో కేటాయించిన 15 కోట్ల అంచనాను జలవనరుశాఖ అధికారులతో మాట్లాడి 32 కోట్లకు ఎస్టిమేట్ పెంచి ప్రస్తుతం టెండర్లు పిలవటానికి విశేషంగా కృషి చేశారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దశ, దిశ నిర్దేశంతో ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి అండదండలతో రాబోయే 5 సంవత్సరాలలో గన్నవరం నియోజకవర్గాన్ని రాష్ట్రంలో నెంబర్ వన్ నియోజకవర్గంగా చేయటానికి యార్లగడ్డ కృషి చేయటం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి, ఎస్. పద్మ, రంగన్నగూడెం శ్రీ దేవి నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు కొలుసు రంగారావు, దేవరకొండ రాంబాబు, కొలుసు సూరిబాబు, దేవరకొండ సీతయ్య, కాట్రు స్వామి, గ్రామ ప్రముఖులు కాట్రు పాపారావు, మందపాటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## అత్తింటి వేధింపులకు నిండు ప్రాణం బలి

### పెళ్లయిన రెండు సంవత్సరాలకే గొడ్రాలివి అంటూ వేధింపులు



**అశ్వారావుపేట, అక్టోబర్4 (నిఘా న్యూస్):** వివాహమై రెండేళ్లు కావస్తున్న పిల్లలు పుట్టడం లేదని నీ చెల్లెల్ని పెళ్లి చేసుకుంటా లేదా మరో ఎవరినైనా పెళ్లి చేసుకుంటా నాకు విడాకులు ఇవ్వమంటూ భార్యను వేధింపులకు గురిచేశాడు ఓ దుర్మార్గపు భర్త.. దీనితో తీవ్ర మనస్థాపానికి గురైన మహిళ ఆత్మహత్యకు పాల్పడింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం మూకమామిడి గ్రామానికి చెందిన భూక్యా రేణుకకు, టేకులపల్లి మండలం దంతాల తండా కు చెందిన భూక్య బాబూలాల్ కు 2022లో వివాహమైంది. రెండేళ్లు కావోస్తున్న రేణుక గర్భం దాల్చక పోవడంతో అత్తింటి వారు వేధింపులకు దిగారు. నువ్వు గోడ్రాలివి, మా కుమారుడికి నువ్వు విడాకులు ఇస్తే మేము వేరొక అమ్మాయిని ఇచ్చి వివాహం చేస్తామంటూ రేణుక పై ఆడిపోసుకుంటూ వచ్చారు. అండగా ఉండాల్సిన భర్త సైతం భార్య రేణుక విడాకులు ఇస్తే సరే, లేదంటే రేణుక చెల్లి కళ్యాణిని ఇచ్చి వివాహం చేయాలంటూ రేణుకుపై ఒత్తిడి పెంచసాగాడు.దీంతో తరచూ ఇంట్లో రేణుకాకు, భర్త అత్తమామలతో గొడవలు జరుగుతున్నాయి. ఇటీవల భర్త తీరుతో తీవ్ర మనస్థాపానికి గురైన రేణుక ములకలపల్లి మండలం మూకమ్మామిడి గ్రామంలోని పుట్టింటికి చేరింది. తల్లి దగ్గరే ఒంటరిగా ఉండటం, భర్తతో గొడవలు, గొడ్రాలనే నిందలు రేణుకను మానసికంగా కృంగదీశాయి. దీంతో ఈ గత నెల 27న కలుపుమందు తాగి రేణుక ఆత్మహత్యయత్నానికి ఒడిగట్టింది. గమనించిన కుటుంబ సభ్యులు ముందుగా పాల్వంచలోని ఓ ప్రాథమిక హాస్పిటల్లో ప్రాథమిక చికిత్స చేయించగా, పరిస్థితి విషమించడంతో ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు.చికిత్స పొందుతూ రేణుక గురువారం సాయంత్రం తుది శ్వాస విడిచింది. భార్య చావు బ్రతుకుల మధ్య వారం రోజులు పోరాడినప్పటికి భర్త బాబులల్ కనీసం ఆసుపత్రికి కూడా రాలేదంటూ రేణుక కుటుంబ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రేణుక చనిపోతూ తన చావుకి భర్త బాబూలాల్ తోపాటు భర్త తరుపు కుటుంబ సభ్యులు కారణమని మరణవాగ్మూలం ఇచ్చింది. రేణుక తల్లి ఫిర్యాదు మేరకు, రేణుక మరణ వాంగ్మూలం ఆధారంగా భర్త బాబులాల్,అత్తింటి కుటుంబ సభ్యులపై పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు.

## అమ్మవారికి స్వర్ణ కిరీటం అలంకరణ

- వచ్చే ఏడాదికి అమ్మవారికి బంగారు చీర తయారు చేయడానికి సన్నాహాలు
- విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల



**గోకవరం, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** గోకవరం దేవిచౌక్ లో వెలసిన శ్రీ కనకదుర్గమ్మ వారికి నవరత్న ఖచిత బంగారు స్వర్ణ కిరీటం అలంకరణ శుక్రవారం ఘనంగా జరిగిందని, విశ్వహిందు ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు తెలిపారు. దేవి నవరాత్రి మహోత్సవాల్లో రెండోవ రోజు రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాస రావు, శ్రీమతి పద్మవతి దేవి గంగారత్నం దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది అమ్మవారి స్వర్ణ కిరీటం చేయించాలని సంకల్పించామని, భక్తులు ఏడు లక్షల రూపాయలు విరాళంగా ఇవ్వగా, తాను 14 లక్షలు విరాళం ఇచ్చి సుందరంగా స్వర్ణ కిరీటం, తాడు తయారు చేయించామన్నారు. స్వర్ణ కిరీటం ప్రజలకు దర్శనం కల్పించాలనే ఉద్దేశంతో గోకవరం, కోరుకొండ, ఏజెన్సీ ప్రాంతమైన రంపచోడవరం మండలం లోని 50గ్రామాలలో స్వర్ణ కిరీటాన్ని గ్రామోత్సవం నిర్వహించి ప్రజలకు దర్శనం కల్పించామని అన్నారు. దేవి నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా రెండవ రోజు శుక్రవారం కనకదుర్గమ్మ వారికి ఆలయ అర్చకులు డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ నవరత్న ఖచిత స్వర్ణ కిరీటాన్ని ఎంతో వైభవంగా అలకరించడం జరిగిందన్నారు. అలాగే కనకదుర్గమ్మ వారికి రూ.70లక్షల వ్యయంతో బంగారు చీర తయారు చేయించాలని సంకల్పించామని వెల్లడించారు. దీనిలో అధిక భాగం తాను విరాళంగా ఇస్తానని పేర్కొన్నారు. ఇందులో భక్తులను భాగస్వాములు చేస్తున్నామని, వెంటనే భక్తుల నుంచి మంచి స్పందన లభించిందని పలువురు విరాళాలు కూడా ప్రకటించారని తెలిపారు. 2025 నాటికీ అమ్మవారి బంగారు చీర తయారు చేయించాలనే దృఢ సంకల్పంతో ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్ సేవకులు పాల్గొన్నారు.

## జూ. న్యాయ వాదులకు స్టైఫండ్

### జూ.అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షులు వంశీ కృష్ణ హర్షం

**హైదరాబాద్, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** జూనియర్ న్యాయవాదుల స్టైఫండ్ నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించడం హర్షణీయమని తెలంగాణ జూనియర్ అడ్వకేట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జక్కుల వంశీకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయన మాట్లాడుతూ ఆఫీస్ లా బుక్స్ కోసం మూడు వేలు, కంప్యూటర్ కోసం రూ.50వేలు ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఇందుకు జూనియర్ న్యాయవాదులు వెబ్ సైట్ https://telanganaepass.cgg.gov.inలో నమోదు చేసుకోవాలన్నారు. జూనియర్ న్యాయవాదుల సమస్యలపై అసోసియేషన్ తరపున ఏళ్లుగా తాను చేస్తున్న పోరాటాల ఫలితంగా ప్రభుత్వం స్పందించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

## టీ20 నిర్వహణకు పటిష్టమైన భద్రత

- ఉప్పల్‌లో ఈ నెల 12న భారత్ బంగ్లాదేశ్ జట్ల మధ్య టీ20 మ్యాచ్
- ఏర్పాట్లపై కమీషనర్ సుధీర్ బాబు సమీక్ష



**ఉప్పల్, అక్టోబర్ 4(నిఘా న్యూస్):** ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో త్వరలో జరగనున్న టీ 20 క్రికెట్ మ్యాచ్ నిర్వహణకు సంబంధించిన భద్రతా ఏర్పాట్ల గురించి రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఉప్పల్ స్టేడియంలో డీసీపీలు, ఏసిపిలు, జిహెచ్ఎంసి, ఫైర్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ నుంచి హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రాచకొండ కమిషనరేట్ పరిధిలో జరగనున్న మ్యాచ్ నిర్వహణకు అవసరమైన అన్ని రకాల సెక్యూరిటీ పరమైన జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు తెలిపారు. స్టేడియం పరిసరాల్లో సీసీటీవీలను ఏర్పాటు చేయాలని సూచించారు. నకిలీ టికెట్లు అమ్మేవారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని, టికెట్ల పంపిణీ పూర్తి పారదర్శకంగా జరుగుతుందని, ఎటువంటి పుకార్లనూ నమ్మవద్దని తెలిపారు. ఈ సమావేశంలో డిసిపి మల్కాజ్ గిరి పద్మజ , హెచ్ సి ఎ ప్రెసిడెంట్ జగన్మోహన్రావు, హెచ్ సిఎ వైస్ ప్రెసిడెంట్ దల్జీర్ సింగ్, ఎస్ఓటి డిసిపి రమణారెడ్డి, విమెన్ సేఫ్టీ డిసిపి ఉషా విశ్వనాథ్, డీసీపీ ఎస్బి కరుణాకర్, డీసీపీ క్రైమ్ అరవింద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## బాసర ట్రిపుల్ ఐటీ

# ఇన్చార్జి ప్రిన్సిపల్ అవినీతి

### ఓయు విద్యార్థి నాయకుడు సర్దార్ వినోద్ కుమార్

**లోకేశ్వరం, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** బాసర ట్రిపుల్ ఐటీ వీసీ వెంకటరమణ అవినీతి, అక్రమాలపై ముధోల్ ప్రాంతానికి చెందిన ఓయు విద్యార్థి నాయకుడు సర్ధార్ వినోద్ కుమార్ గళమెత్తారు. హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ట్రిపుల్ ఐటీ వీసీ పాల్పడ్డ అవినీతి, అక్రమాలపై విరుచుకుపడ్డారు. శుక్రవారం ఆయన కలం నిఘా ప్రతినిధితో మాట్లాడారు. ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ -2 గా, బాసర ట్రిపుల్ ఐటీ ఇన్చార్జిగా విసిగా కొనసాగుతూ అనేక అవినీతి , అక్రమాలకు తెరలేపారని ఆరోపించారు. కనీస సీనియర్ ప్రొఫెసర్ అర్హత లేని వెంకటరమణను తన జోడు పదవుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. బాసర ట్రిపుల్ ఐటీని పరిరక్షించాలని కోరారు. అలాగే బాసర ట్రిపుల్ ఐటీ లో తనకు నచ్చిన వాళ్లకు అందాల%శీ% ఎక్కిస్తూ, నచ్చని వారికి, తనకు లొంగని వారికి లైంగిక వైదింపులకు గురిచేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆయన ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తన అక్రమాలకు అడ్డు అదుపు లేని వెంకటరమణ నేడు ప్రజాపాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా కొంతమంది ఉన్నత విద్యాశాఖ ముఖ్య అధికారులతో పాత సంబంధాలను నేర్పుతూ తన అక్రమాలను కప్పిపుచ్చుకుంటున్న తీరు దారుణం అన్నారు. ఇంత జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించకపోవడం సరికాదని పేర్కొన్నారు. పదేళ్లుగా ఏనాడు పాఠం చెప్పని వెంకటరమణ పైరవీలతో పదవులు తెచ్చుకుంటూ ఉన్నత విద్యా మండలి లో ఏళ్లుగా, బాసర ట్రిపుల్ ఐటీ ఇన్చార్జిగా గత రెండున్నరేళ్లుగా కొనసాగుతూ అనేక అక్రమాలకు పాల్పడ్డాడని ఆరోపించారు.అలాగే చేయని పనులకు నకిలీ బిల్లులు సృష్టించి, మెస్ కాంట్రాక్టర్ల గడువు



ముగిసిన కూడా అదే కాంట్రాక్టర్లను కొనసాగిస్తున్నాడని అన్నారు. లక్షల జీతం తీసుకుంటూ ట్రిపుల్ ఐటీలో అలవెన్సుల, పేరుతో లక్షలు క్లెయిమ్ చేస్తూన్నడని ఆరోపించారు. అవసరం లేకున్నా కొత్త కార్లు కొంటూ, తన ఇంటి అవసరాలకు వాడుకుంటున్నడని ఆయన ఆరోపించారు. పేద విద్యార్థులకు చెందాల్సిన యూనివర్సిటీ డబ్బులను ఆయన వ్యక్తిగతానికి వాడుకుంటూ యూనివర్సిటీ ప్రతిష్టను మంటగలుపుతున్నడని విమర్శించారు. సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.లేని యెడల విధ్యార్థి పోరాటంను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

### అక్రమ నిర్మాణాల కూల్చివేతలో...

## కలెక్టర్ ఆదేశాలకు తూట్లు పొడిచిన అధికారులు..?

- రైస్ మిల్లు యజమాని, అధికారుల హై డ్రామాతో నిలిచిన కూల్చివేతలు
- మీడియాకు సమాచారం ఇవ్వని అధికారులు



**పెబ్బేరు, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** అక్రమ కట్టడాల విషయంలో కలెక్టర్ ఆదేశాలకు కింది స్థాయి అధికారులు తూట్లు పొడుస్తున్నారు. పెబ్బేరు మండలంలోని జనుంపల్లి గ్రామంలో సర్వే నం 114/అ/1/3 లోని సత్యసాయి ఇండస్ట్రీస్ ముందు అనుమతి లేకుండా లేబర్ షెడ్డు, ఆఫీస్ రూమ్ లను అక్రమంగా నిర్మించి వినియోగిస్తుండటం చర్చనీయాంశంగా మారింది. మొదటి నుంచి ఈ నిర్మాణం వివాదాస్పదంగానే ఉంది. ఈ అక్రమ కట్టడాలపై కొందరు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.దీంతో జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమ కట్టడాలను వెంటనే కూల్చి వేయాలని జిల్లా పంచాయతీ అధికారికి రాతపూర్వకంగా ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు పెబ్బేరు తహసీల్దార్ లక్ష్మి, ఎంపివో రోజ రెడ్డి,గిర్దావర్ రాఘవేంద్ర, ఏఎస్ఐ శ్రీనివాసులు మరి కొంతమంది కానిస్టేబుళ్లు కలిసి గురువారం ఉదయం ఏడు గంటలకు జనుంపల్లి గ్రామానికి వెళ్లారు. అయితే ఆ అక్రమ కట్టడాలను కూల్చి వేయాలని వెళ్లిన అధికారులను రైస్ మిల్లు ఓనర్ తన అనుచరులతో కలిసి అడ్డుకున్నారు.ఇదిలా ఉండగా కలెక్టర్ ఆదేశాలు ఇచ్చినప్పటికీ కనీసం మీడియా కూడా సమాచారం ఇవ్వలేదు.వీరు తమ వెంట జేసీబీని కూడా తీసుకువెళ్లకుండా ఒక చుట్టపు చూపుగా సత్యసాయి ఇండస్ట్రీస్ వద్దకు వెళ్లి అక్రమ కట్టడాలను కూల్చి వేయడానికి వచ్చామంటూ వారితో చెప్పగా ఆ మిల్లు ఓనర్ హడావుడి చేశారు. జేసీబీ సంఘం వాళ్లకు ఇన్ఫర్మేషన్ ఇచ్చి అవి రాకుండా అడ్డుకున్నారు. సాయంత్రం వరకు రైస్ మిల్లు ఓనర్, అధికారులు హైడ్రామా నడిపారు.ఆఖరికి సాయంత్రం 6 గంటలకు ఆ మిల్లు ఓనర్ ఒక హై కోర్ట్ అడ్వకేట్ సాయంతో ఇంటిమేషన్ లెటర్ తీసుకురావడంతో చడీ చప్పుడు చేయకుండా అధికారులు అక్కడి నుంచి వెళ్లిపోవడం గమనార్హం.అక్రమ కట్టడాల కూల్చివేతల విషయంలో కొంతమంది నాయకులు అధికార పార్టీ పేరు చెప్పుకొని పెత్తనం చెలాయిస్తున్న కారణంగా అధికారులు తమ విధులను సజావుగా నిర్వర్తించేందుకు జంకుతున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. ఇంతటి హైడ్రామా జరిపిన అధికారులపై జిల్లా కలెక్టర్ ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే. ఇట్టి విషయంపై జిల్లా పంచాయతీ అధికారి సురేష్ ను వివరణ కోరగా మా కింది స్థాయి అధికారులు ఉదయం నుంచి అక్కడే ఉన్నారని జెసిబి,లు రానప్పుడు మేమేం చేస్తామని మా కిందిస్థాయి అధికారులది ఎలాంటి తప్పు లేదని చెప్పారు.ఇప్పటినుంచి అలాంటి తప్పులు జరగకుండా చూస్తామని ఆయన తెలిపారు.

## అంబర్ పేటలో ఆగని రేషన్ బియ్యం దందా

- చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న పౌరసరఫరాల శాఖ, లా అండ్ ఆర్డర్ పోలీసులు
- ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ కు పట్టుబడిన 10 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ ,4 క్వింటాళ్ల గోధుమలు



**అంబర్‌పేట్, అక్టోబర్ 4(నిఘా న్యూస్):** అంబర్ పేట పరిసరాల్లో రేషన్ బియ్యం అక్రమ దందా యదేచ్ఛగా కొనసాగుతుందనే ఆరోపణలు సర్వత్రా వెల్లువెత్తుతున్నాయి. స్థానిక చౌకధరాల దుకాణాల డీలర్ల ద్వారా, ఆహార భద్రత కార్డుల వినియోగదారుల నుండి కొందరు రేషన్ బియ్యాన్ని భారీగా సేకరించి గోడౌన్లలో డంప్ చేసి ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కొందరు రేషన్ డీలర్లు రేషన్ బియ్యం అవసరం లేని కార్డు దారులను గుర్తించి బయోమెట్రిక్ మిషన్ పై వారి వేలిముద్రలు వేయించుకొని వారి తాలూకు బియ్యాన్ని దళారులకు విక్రయిస్తున్నట్లు తెలిసింది. అదేవిధంగా మరికొందరు దళారులు బస్తీలలో ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ కార్డుదారుల నుండి 8రూపాయలకు కిలో చొప్పున బియ్యాన్ని కొనుగోలు చేసి వారు కిలోకు 15 రూపాయల చొప్పున జిల్లాలలో,ఇతర రాష్ట్రాలలో విక్రయిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రధానంగా అంబర్ పేట పటేల్ నగర్, ప్రేమ్ నగర్, న్యూ ప్రేమనగర్, పటేల్ బాడ చెన్నారెడ్డి నగర్, బాపు నగర్, మున్సిపల్ కాలనీ,అలీ కేఫ్, గోల్నాక, మారుతి నగర్, గంగానగర్, జిందా తిలస్మాత్ నగర్, లాల్ బాగ్, ఖాద్రి బాగ్, బాగ్ అంబర్ పేట్, మల్లికార్జున్ నగర్, ఓల్డ్ అంబర్ పేట్, బతుకమ్మ కుంట, గోల్నాక మార్కెట్, తిలక్ నగర్, ఇందిరానగర్ తదితర ప్రాంతాల నుంచి దళారులు బహిరంగంగా రేషన్ బియ్యాన్ని సేకరించి తరలిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. బియ్యం ఉన్నాయా అమ్మా బియ్యం అంటూ ఇంటింటికి తిరిగి రేషన్ బియ్యాన్ని సేకరిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ విషయమై పౌరసరఫరాల శాఖ అంబర్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్లకు, బ్లూ కోట్స్,పెట్రో కార్ పోలీసులకు సమాచారం ఉన్న వారు దళారులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వారు విమర్శిస్తున్నారు. అడపాదడపా ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అంబర్ పేట పరిసరాల్లోని గోడౌన్లపై దాడులు చేస్తూ రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని లా అండ్ ఆర్డర్ పోలీసులకు అప్పగిస్తున్నారు. తాజాగా శుక్రవారం అంబర్ పేట పటేల్ నగర్ లోని ఓ గోడౌన్ పై ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేసి 10 క్వింటాళ్ల పిడిఎస్ రైస్, నాలుగు క్వింటాళ్ల గోధుమలను స్వాధీనం చేసుకొని అంబర్ పేట పోలీసులకు అప్పగించారు. కేసును అంబర్ పేట పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# బిజెపి జెండా గద్దెలు కూల్చివేత

### ఏటూరు నాగారంలో బిజెపి ఆధ్వర్యంలో రాస్తారోకో



**ఏటూరునాగారం, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలోని వై జంక్షన్లో బీజేపీ,ఛత్రపతి శివాజీ మహరాజ్ గద్దెలను గురువారం రాత్రి గుర్తుతెలియని దుండగులు కూల్చారని, విషయం తెలుసుకున్న బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం శుక్రవారం ఉదయాన్నే హుటాహుటిన ఏటూరు నాగారం మండల కేంద్రానికి చేరుకొని మండల బిజెపి నాయకులతో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ దుశ్చర్య కావాలనే ఉద్దేశ్య పూర్వకంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు చేశారని, దీని వెనక స్థానిక ఎమ్మెల్యే మంత్రి సీతక్క హస్తం ఉందని బిజెపి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం ఆరోపించారు. గురువారం సాయంత్రం మంత్రి సీతక్క ఏటూరు నాగారంలోని వై జంక్షన్‌లో జరుగుతున్న బతుకమ్మ వేడుకలకు హాజరయ్యారని, ఆమెకు జెండా గద్దెలు అడ్డంకిగా ఉన్నాయని నెపంతో తన అనుచరులతో కూల్చి వేయించిందని ఆయన విమర్శించారు. ఛత్రపతి శివాజి లేకుంటే ఈనాడు హిందూ సమాజమే ఉండేది కాదని యావత్ హిందూ సమాజం గర్వించ దగ్గ మహానుభావుడు ఛత్రపతి శివాజి మహారాజ్ చరిత్ర యువత తెలుసుకోవాలని, చరిత్ర తెలువనివారు జెండా గద్దెలను కూల్చారని కూల్చివేసిన దుండగులను వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని ఆయన అన్నారు. అంతేకాకుండా నీతి మాలిన రాజకీయాలకు స్థానిక మంత్రి సీతక్క స్వస్తి పలకాలని, ఇటువంటి దుశ్చర్యలు ఇకముందు జరగకూడదని, ఒకవేళ జరిగితే అందుగ్గాను బిజెపి ఆధ్వర్యంలో తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. కాగా జరిగిన సంఘటనను నిరసిస్తూ 163 జాతీయ రహదారిపై రాస్తారోకో చేసి స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ. తాజోద్దీన్ కు ఫిర్యాదు చేసినట్లు బిజెపి మండల అధ్యక్షులు గాడిచర్ల రాజశేఖర్ తెలిపారు.అనంతరం కూల్చిన స్థలంలోనే జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాంచే నూతన బీజేపీ జెండా గద్దెకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నరేష్,జిల్లా ఉపాధ్యక్షులు జినుకల కృష్ణాకర్ రావు, ఏనుగు రవిందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్, ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు గండిపెల్లి సత్యం, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు జనార్ధన్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు లోడే శ్రీనివాస్, ఓ బి సి జిల్లా ఉపాధ్యక్షులు గద్దం సత్యం, యువ మోర్చా జిల్లా కార్యదర్శి ఇనుకోళ్ల చక్రవర్తి,మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఈక మహాలక్ష్మి,మండల ప్రధాన కార్యదర్శిలు కర్నే సంపత్, గద్దల ప్రణయ్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు పలక గంగా, ఓబిసి మండల అధ్యక్షులు కందగట్ల రమేష్, నరాల రవి, అజిత్, ప్రేమలత, రాధిక, వాజేడు మండల అధ్యక్షులు కందుల రామకిషోర్, సలేందర్, లక్ష్మణ్, వీరన, శ్రీనివాస్, అల్లే రాణి తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## పేదల ఇల్లు కూలిస్తే ప్రతిఘటిస్తాం

### మూసిలోని కాలుష్యాన్ని ప్రక్షాళన చేయండి

### సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీరయ్య



**రామంతాపూర్, అక్టోబర్ 4(నిఘా న్యూస్):** మూసి సుందరీకరణ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు పేద మధ్యతరగతి ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. వీరయ్య తెలిపారు. శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ ప్రాంతంలో మూసిని ఆనుకొని ఉన్న బాలకృష్ణ నగర్, కేటీఆర్ నగర్ లలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, సిపిఎం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం, పార్టీ నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మద్దతుగా ఉంటామని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మూసి సుందరీకరణ పేరుతో లక్షన్నర కోట్లు ఖర్చుపెట్టి దానిని పర్యాటకం కేంద్రంగా తీర్చిదిద్దుతామని ప్రజలపై యుద్ధం ప్రకటించటం సరికాదని అన్నారు. సంపన్నుల వ్యాపారాల కోసం, కాంట్రాక్టర్లు, తమ నాయకులు లబ్ధి పొందడానికి పేద మధ్యతరగతి ప్రజల ఇల్లు కూల్చి నిర్వాసితులను చేయడం సరికాదని అన్నారు. పైసా పైసా కూడా పెట్టుకుని నిర్మించుకున్న ఇళ్లను కూల్చడం సరికాదని అన్నారు. వారి జీవనోపాధి కూడా దెబ్బతింటుందని అన్నారు. ప్రభుత్వం మొండిగా పేదల ఇల్లు కూలుస్తామంటే చూస్తూ ఊరుకోమని ప్రతిఘటిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్యాచరణలో ముందు కాలుష్యంపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పారిశ్రామిక వ్యర్థాలు, హైదరాబాదు మురుగు కలిసి మూసి కాలుష్య కాసారంగా మారిందని ముందు మూసి కాలుష్యాన్ని ప్రక్షాళన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, సిపిఎం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం. వినోద, జె.చంద్రశేఖర్, ఎ.అశోక్, సిపిఎం ఉప్పల్ కార్యదర్శి జె వెంకన్న పార్టీ జిల్లా నాయకులు శ్రీనివాసులు సబిత, సృజన, ఉప్పల్ సిపిఎం పార్టీ నాయకులు వై. వెంకటేశ్వర్లు భీష్మాచారి, శేషు, పద్మ, లలిత, నాగరాజు, స్వామి, ఊర్మిళ, ఆంజనేయులు, వెంకట స్వామి, జంగయ్య, లాలు, నరసింహ, ఘట్కేసర్ సిపిఎం నాయకులు ఓ. యాదయ్య, బాలకృష్ణ కాలనీ అధ్యక్షులు చారి, కాలనీవాసులు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అగర్వాల్ సమాజ్ సేవలు అభినందనీయం

### అగ్రసేన్ మహారాజ్ జయంతి వేడుకల్లో డీజీపీ



**హైదరాబాద్, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** తెలంగాణ అగర్వాల్ సమాజ్ చేస్తున్న సామాజిక సేవలు అభినందనీయం అని తెలంగాణ రాష్ట్ర డీజీపీ డా.జితేందర్ అన్నారు. ఈ మెరకు శుక్రవారం తెలంగాణ అగర్వాల్ సమాజ్ ఆధ్వర్యంలో అగ్రసేన్ మహారాజ్ 5148వ జయంతిని పురస్కరించుకుని ఆయన సేవ, సాధికారత వారసత్వానికి నిదర్శనంగా జయంతి ఉత్సవాలను నగరంలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీజీపీ డా.జితేందర్(ఐపీస్)తో పాటు, తెలంగాణ ప్రభుత్వ ప్రతినిథులు ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ సుల్తానియా (ఐఏఎస్), ఉమెన్ సేఫ్టీ వింగ్ డీజీపీ సీఐడీ శిఖా గోయెల్(ఐపీఎస్)లతో పాటు సభ్యులు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డీజేపీ జితేందర్ మాట్లాడుతూ అగర్వాల్ సమాజ్ అగ్రసేన్ మహారాజ్ బోధనలను పాటిస్తూ తెలంగాణ అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషిస్తోందన్నారు. ప్రెసిడెంట్ మనీష్ అగర్వాల్ మాట్లాడుతూ 1998లో స్థాపించబడిన తమ సంఘం ద్వారా వివిధ సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్పస్ ఫండ్ కింద విరాళాలు సేకరిస్తున్నామని తెలిపారు.

## ఈతకు వెళ్లిన.. ముగ్గురు చిన్నారుల మృతి



**మేడ్చల్, అక్టోబర్ 4 (నిఘా న్యూస్):** మేడ్చల్ జిల్లా పరిధి లోని మూడుచింతలపల్లి మండలం కొల్తూరు గ్రామ పరిధిలోని చెరువులో పడి ముగ్గురు చిన్నారులు మృతిచెందారు. దసరా సెలవుల నేపథ్యంలో ఆడుకుంటూ చెరువు వద్దకు వెళ్లి లోతును గమనించక హర్ష, మణికంత, మనోజ్ ఈత కొడదామని దిగి ఊపిరాడక నీటిలో మునిగి పోయారు. గమనించిన స్థానికులు ముగ్గురిని ఒడ్డుకు తీశారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు చిన్నారుల మృతిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com